# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV
www.MHRtv.com

మెదక్ | సంపుటి: 18 సంచిక: 349 | శనివారం, 16 ఆగస్ట్ 2025 | పేజీలు: 06 | వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com


# శత్రు దేశాలకు చెమటలు పట్టాల్సిందే



## జాతీయ భద్రతా కవచం 'సుదర్శన్ చక్ర'ను ప్రకటించిన పీఎం మోడీ

## దీపావళి నుంచి జిఎస్‌టి 2.0

## రైతులకు రక్షణ కవచంగా ఉంటాం

## ప్రధానమంత్రి వికాస్ భారత్ రోజ్‌గార్ యోజన అమల్లోకి : యువతకు రూ. 15000

**ఢిల్లీ, ప్రజాస్వరం**

79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఎర్రకోట నుంచి కీలక ప్రకటన చేశారు. దేశంలోని ప్రతి పౌరుడి భద్రతను నిర్ధారించడానికి, భవిష్యత్తులో సాంకేతికత ఆధారిత సవాళ్లను ఎదుర్కోవడానికి 2035 నాటికి 'సుదర్శన్ చక్ర' అనే జాతీయ భద్రతా కవచాన్ని సిద్ధం చేస్తామని తెలిపారు. ఈ మిషన్ వెనుక ఉన్న ప్రేరణను ప్రస్తావిస్తూ, ఇది శ్రీకృష్ణుని సుదర్శన చక్రం నుంచి ప్రేరణ పొందిందని ప్రధాని మోడీ తెలిపారు. ఈ మిషన్‌కు సంబంధించిన మొత్తం పరిశోధన, అభివృద్ధి, తయారీ భారత్ లోనే జరుగుతుందని ప్రధాని స్పష్టం చేశారు.ఆయన మహాభారతాన్ని ఉదాహరణగా తీసుకుని, శ్రీ కృష్ణుడు తన సుదర్శన చక్రంతో సూర్యుడిని కప్పి పగటిపూట ఎలా చీకటిగా మార్చాడో చెప్పాడు, దీనివల్ల అర్జునుడు తన ప్రతిజ్ఞను నెరవేర్చుకోగలిగాడు. అదేవిధంగా, మిగతా 2లో

# మర్వాడీ గో బ్యాక్

## హిందూ సమాజాన్ని చీల్చే మహా కుట్ర

కమ్యూనిస్టుల ముసుగులో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం చేస్తున్న డ్రామాలివి

పాతబస్తీని ఐఎస్ఐ అడ్డాగా మార్చిన రోహింగ్యాలపై ఎందుకు మాట్లాడటం లేదు?

మీరు మర్వాడీ గో బ్యాక్ ఉద్యమాలు చేస్తే... రోహింగ్యాలు గో బ్యాక్ ఆందోళనలు చేస్తాం...

మేం ఓట్ల చోరీ చేస్తే తెలంగాణ, కర్నాటకలో కాంగ్రెస్ గెలిచేదా?

**ఇండీ కూటమికి 230 ఎంపీ సీట్లు వచ్చేవా?**

**రాహుల్ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు**

**అందుకే కాంగ్రెస్ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారింది**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్....**

**హైదరాబాద్, ప్రజాస్వరం**

హైదరాబాద్ యూసుఫ్ గూడలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడితో కలిసి తిరంగా ర్యాలీని ప్రారంభించిన బండి సంజయ్ మర్వాడీ గో బ్యాక్ పేరుతో కమ్యూనిస్టుల ముసుగులో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీల నాయకులు డ్రామాలాడుతున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. మర్వాడీలు వ్యాపారం చేసుకుంటే తప్పేముందని ప్రశ్నించారు. "మర్వాడీలు ఏనాడూ అధికారం కోసం పాకులాడలేదు. తెలంగాణను దోచుకోలేదు. వ్యాపారాలు చేసుకుంటూ సంపదను సృష్టించారు. జీడీపిని పెంపులో వారి పాత్ర చాలా ఉంది. హిందూ సనాతన ధర్మం కోసం పాటుపడుతున్నారు. అట్లాంటి మర్వాడీలు తెలంగాణ మిగతా 2లో



# 20 నెలల్లో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు

హైదరాబాద్ గోల్కొండ కోటలో పంద్రాగస్టు వేడుకలు

జాతీయ జెండాను ఆవిష్కరించిన.. సీఎం రేవంత్‌రెడ్డి

25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశాం రేవంత్

క్వింటాల్ సన్నధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తున్నాం

ఏటా ఉచిత విద్యుత్ కోసం రూ.16 వేల కోట్ల ఖర్చు

కాళేశ్వరం నుంచి నీళ్లు రాకున్నా పంటలకు నీరందించాం

ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది

ప్రతీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు

ఆడబిడ్డల కోసం రూ.6700 కోట్లు ఖర్చు చేశాంరేవంత్

ఆర్టీసీ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నాం

యువతను డ్రగ్స్‌కు బానిస చేసే కుట్రను ఛేదించాం

పంద్రాగస్టు వేడుకల్లో సీఎం రేవంత్ అన్నారు



**హైదరాబాద్, ప్రజాస్వరం:**

79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా.. గోల్కొండకోటలో జరిగిన వేడుకల్లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. కోటపై జెండా ఎగరేసి.. పోలీసు బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించి సుదీర్ఘంగా ప్రసంగించారు. ఈ క్రమంలో 20 నెలల ప్రజా పాలనలో సాధించిన పురోగతిని ఆయన రాష్ట్ర ప్రజలకు వివరించారు. భారత ప్రజలకు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యాలతో మేం పరిపాలన సాగిస్తున్నాం. స్వాతంత్ర్యం సిద్ధించే సమయానికి దేశం అల్లకల్లోల పరిస్థితుల్లో ఉంది. శూన్యం నుండి మన ప్రయాణం మొదలైంది. శిఖరాలే లక్ష్యంగా సంకల్పం తీసుకుని మన పెద్దలు ఈ దేశాన్ని ముందుకు నడిపించారు. ఈ రోజు మనం చూస్తున్న ఆధునిక భారతం ఐదేళ్లలోనో.. పదేళ్లలోనో సాధించిన మిగతా 2లో



# గంటపాటు ఫామ్‌హౌజ్‌లోనే

## కేసీఆర్‌తో కలిసి లంచ్.. ఆ తర్వాత కీలక చర్చ!

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శుక్రవారం ఎర్రవల్లిలోని తన తండ్రి కేసీఆర్ ఫాంహౌజ్‌కు వెళ్లారు. తన చిన్న కొడుకు ఆర్యను గ్రాడ్యుయేషన్‌లో చేర్పించేందుకు అమెరికాకు వెళ్తున్న నేపథ్యంలో తాత ఆశీర్వాదం కోసం మిగతా 2లో

# తెలంగాణ తన స్వాతంత్ర్యాన్ని, స్వేచ్ఛను కోల్పోయింది

## మళ్లీ బానిసత్వంలోకి పోయింది: కేటీఆర్

**హైదరాబాద్,ప్రజాస్వరం**

: పంద్రాగస్టు సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ మళ్లీ బానిసత్వంలోకి పోయిందని, తన స్వాతంత్రాన్ని, స్వేచ్ఛను కోల్పోయింది అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కేటీఆర్ పాల్గొని, జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎన్నో కులాలు, ఎన్నో మతాలు, ఎన్నో భాషలు, ఎన్నో రాష్ట్రాలు కలిగి మిగతా 2లో





## ఈ రోజు, రేపు పలు జిల్లాల్లో అతి భారీ వర్షాలు

ఈ రోజు, రేపు పలు జిల్లాల్లో అతి భారీ వర్షాలు..

ఆరెంజ్ హెచ్చరిక జారీ

వెల్లడించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం

ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, ములుగు జిల్లాల్లో వర్షాలు

02

# తెలంగాణ తన స్వాతంత్రాన్ని, స్వేచ్ఛను కోల్పోయింది

**మొదటిపేజీ తరువాయి**

ఉన్న వైవిధ్య భారతానికి స్వాతంత్రం సిద్ధించి 79 ఏళ్లు అవుతున్న సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయులందరికీ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ తరపున బీఆర్ఎస్ తరపున హృదయపూర్వకంగా స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. మన స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల కోసం బలిపీఠం ఎక్కిన వేలాది మంది త్యాగధనులకు, ఆనాటి నాయకత్వానికి వినమ్ర పూర్వక శ్రద్ధాంజలి. 14 రాష్ట్రాలతో మొదలైన స్వతంత్ర భారతదేశ ప్రయాణం ఇవ్వాళ 28 రాష్ట్రాల వైవిధ్య భారతంగా విలసిల్లుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.అతి చిన్న వయసు కలిగిన తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ పాలనలో మొత్తం భారతదేశానికే ఆదర్శంగా నిలిచింది. గాంధీ, నెహ్రూ, అంబేద్కర్ స్ఫూర్తితో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ పోరాటం జరిపి రాష్ట్రాన్ని సాధించుకున్నాం. అభివృద్ధి, సంక్షేమం, తలసరి ఆదాయం, వ్యవసాయ విస్తరణలో అద్భుత విజయాలను సాధించి.. జై జవాన్ జై కిసాన్ అనే నినాదాన్ని కేసీఆర్ నాయకత్వం నిజం చేసింది. ఎక్కడో 14 స్థానంలో ఉన్న తెలంగాణ 10 ఏళ్లలోనే పంజాబ్, హర్యానాను వెనక్కి నెట్టి ధాన్యం ఉత్పత్తిలో అగ్రభాగాన చేరడానికి రైతును రాజునే చేయాలన్న కేసీఆర్ సంకల్పమే కారణం అని పేర్కొన్నారు.ఐటీ రంగం, పరిశ్రమలు, పట్టణాభివృద్ధి, పల్లె ప్రగతి, పేద వారికి సంక్షేమ కార్యక్రమాలు ఇలా ఏ రంగం తీసుకున్న పదేళ్లలో భారత దేశానికే లైట్ హౌజ్‌లాగా తెలంగాణ నిలబడ్డది. 20 నెలల కాంగ్రెస్ పాలన చూస్తుంటే బాధ కలుగుతుంది. రైతులు రాజు చేయాలన్న కేసీఆర్ తపన పక్కకు వెళ్లిపోయింది. స్వాతంత్ర దినోత్సవం వేళ యూరియా కోసం రైతులు చాంతాడంత లైన్లలో చెప్పులు పెట్టి క్యూ కడుతున్నారు. మళ్ళీ ఆనాటి పాత కాంగ్రెస్ రోజులను రేవంత్ రెడ్డి తీసుకొచ్చిండు. స్వాతంత్ర్యం అంటే సొంతంగా పరిపాలించుకోవడమే కాదు ఆత్మగౌరవంతో బతకడం. కేసీఆర్ నాయకత్వంలో పదేళ్ల పాటు ఆత్మగౌరవంతోనే బతికాం. కానీ ఇవ్వాళ మళ్లీ ఢిల్లీ పాలన తెలంగాణ ప్రజల నెత్తి మీద రుద్దపడిందని కేటీఆర్ ధ్వజమెత్తారు.ఢిల్లీ కిరాయి పాలన మొదలైంది. ఢిల్లీ పార్టీల పెత్తనం తెలంగాణలో నడుస్తుంది. 51 సార్లు ఢిల్లీకి ముఖ్యమంత్రి అప్ అండ్ డౌన్ చేశారు. ప్రతి చిన్న పనికి కూడా ఢిల్లీ వైపే చూడాల్సిన దుస్థితి ఇవాళ తెలంగాణలో ఉంది. తెలంగాణ మళ్లీ బానిసత్వంలోకి పోయింది. తన స్వాతంత్రాన్ని, స్వేచ్ఛను కోల్పోయింది. సంక్షేమంలో, వ్యవసాయంలో వెనుకబడ్డది. ఐటీ, పరిశ్రమలు తరలిపోతున్నాయి, దానికి ఢిల్లీ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ కారణం. స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని పెద్దలు జయశంకర్ సార్ వేల సార్లు చెప్పారు. సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలి. ఆత్మగౌరవంతో బతకాలి. పేదలు ఆర్థిక స్వావలంబన సాధించాలని జయశంకర్ సార్ చెప్పేవారు. ఇవన్నీ జరగాలంటే కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష అన్న మాటను మీ అందరికి గుర్తు చేస్తున్నాను. కులం, మతం లాంటి ఎన్నో అంశాలు మనల్ని విడదీయవచ్చు. కానీ మనందరినీ కలిపి ఉంచేది భారతీయత ఒక్కటే అని కేటీఆర్ పేర్కొన్నారు.



# శత్రు దేశాలకు చెమటలు పట్టాల్సిందే

**మొదటిపేజీ తరువాయి**

'సుదర్శన చక్రం' మిషన్ శత్రు దాడులను ధీటుగా ఎదుర్కోవడంతో పాటు తిప్పికొట్టే సామర్థ్యాలను ఇది అందిస్తుందన్నారు. రాబోయే 10 సంవత్సరాలలో పూర్తి శక్తితో ముందుకు తీసుకెళ్లడానికి ఈ మిషన్ కోసం కొన్ని ప్రాథమిక సూత్రాలను నిర్దేశించడం గురించి కూడా ప్రధాని మోడీ మాట్లాడారు. ఈ ప్రకటన భారతదేశ జాతీయ భద్రత, స్వావలంబన వైపు కీలకమైన ముందడుగుగా భావిస్తున్నారు.

**యువతకు రూ. 15000**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎర్రకోటలో ప్రసంగించారు. ఈ సందర్భంగా యువత ఉపాధి, సాధికారత గురించి ఆయన అనేక విషయాలు చెప్పారు. దీనితో పాటు, ప్రధాని మోడీ కోట్లాది మంది యువతకు ఒక పెద్ద బహుమతిని ఇచ్చారు. నేటి నుంచే యువతకు ఉపాధి పథకం ప్రధాన మంత్రి వికాస్ భారత్ రోజ్‌గార్ యోజన ప్రారంభిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ పథకం కింద, యువతకు 15 వేల రూపాయలు ఇవ్వనున్నారు. కానీ ఏ యువతకు ఈ 15 వేల రూపాయలు లభిస్తాయి, ప్రధాన మంత్రి వికాస్ భారత్ రోజ్‌గార్ యోజన అంటే ఏమిటి. పూర్తి వివరాలు మీకోసం.. ఈ పథకం ఆగస్టు 1, 2025, జూలై 31, 2027 మధ్య సృష్టించబడే ఉద్యోగాలకు వర్తిస్తుంది. ఆగస్టు 1 నుంచి ఈ పథకం అందుబాటులోకి రానుండగా కొత్తగా ఈపీఎఫ్ఓ లో రిజిస్టర్ చేసుకున్న ఉద్యోగులకు 15వేలు కేంద్రం జమ చేస్తుంది. రెండు విడతలుగా పదిహేను వేలను బెనిఫిషియర్ అకౌంట్ లో జమ చేస్తామని అధికారులు తెలిపారు.ఈ పథకాన్ని రెండు భాగాలుగా విభజించారు. పార్ట్‌ఎ మొదటిసారిగా శ్రామిక శక్తిలో చేరే ఉద్యోగులపై దృష్టి పెడుతుంది. పార్ట్‌బి యజమానులపై దృష్టి పెడుతుంది. పార్ట్‌ఎ కింద, ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (EPFO) లో మొదటిసారి నమోదు చేసుకునే ఉద్యోగులకు రూ. 15,000 వరకు EPF జీతం అందిస్తుంది. నెలకు రూ. లక్ష వరకు జీతం ఉన్న ఉద్యోగులు మాత్రమే ఈ పథకం ప్రయోజనాలను పొందగలరు. ఈ పథకం కింద అన్ని చెల్లింపులు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (DBT) మోడ్ ద్వారా చేయబడతాయి. పార్ట్‌బి కింద, చెల్లింపులు యజమానుల పాన్‌తో అనుసంధానించబడిన ఖాతాకు నేరుగా జమ అవుతాయి.

**ఎలా దరఖాస్తు చేసుకోవాలి?**

ఉద్యోగులు (మొదటిసారి పనిచేస్తున్నవారు) నేరుగా స్వయంగా దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదు. మీరు చేరిన కంపెనీ మీ వివరాలను ఈ పథకానికి పంపుతుంది. మీ EPFO/UAN నంబర్, బ్యాంక్ ఖాతాను ఆధార్‌తో లింక్ చేయాల్సి ఉంటుంది. కంపెనీ మీ జీతం, చేరిక వివరాలను EPFO ECR (ఎలక్ట్రానిక్ చలాన్ కమ్‌రిటర్న్) ఫారమ్‌లో నమోదు చేస్తుంది. ప్రభుత్వం ఆ డేటాను ధృవీకరిస్తుంది. మీ బ్యాంక్ ఖాతాకు రూ.15,000 బోనస్‌ను పంపుతుంది.

**యజమాని/కంపెనీ**

EPFO పోర్టల్‌లోకి లాగిన్ అయి ECR ఫైల్ చేయాలి.

UAN, ఆధార్, బ్యాంక్ వివరాలు, ఉద్యోగి జీతం వంటి సరైన వివరాలను నమోదు చేయండి.

అన్ని ఉద్యోగుల సరైన స్థూల జీతం, చేరిన తేదీని నమోదు చేయండి.

డేటాలో ఏదైనా వ్యత్యాసం కనిపిస్తే, ఉద్యోగి, కంపెనీ ఇద్దరూ ఈ పథకం ప్రయోజనాన్ని పొందలేరు.

# 20 నెలల్లో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు

**మొదటిపేజీ తరువాయి**



విజయం కాదు. దీని వెనుక 79 ఏళ్ల కఠోర శ్రమ ఉంది. ఎందరో గొప్ప నాయకుల త్యాగం, చెమట, రక్తం ఉంది.ఈ సుదీర్ఘ ప్రస్థానం తర్వాతే నేడు మనం ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తున్నాం. వారు అందించిన ఈ ఘనమైన వారసత్వాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లడం మన ముందున్న కర్తవ్యం. ఆ బాధ్యత నిర్వర్తించడంలో నేను సదా సిద్ధంగా ఉంటాను. ఆ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రజా ప్రభుత్వం పని చేస్తోంది. రేషన్ కార్డు.. ప్రజల ఆత్మగౌరవానికి మరో ప్రతీక. ఒక భరోసా.. భావోద్వేగం. ఆ భరోసా కోసం రాష్ట్ర ప్రజలు పదేళ్లు కళ్లు కాయలు కాచేలా ఎదురు చూశారు. ప్రజా ప్రభుత్వం వచ్చాకే ఆ ఎదురు చూపులకు పరిష్కారం లభించింది. ఈ ఏడాది జూలై 14 నుంచి రాష్ట్రం వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం. పదేళ్ల తర్వాత చేతిలో రేషన్ కార్డుతో.. రేషన్ షాపుల వద్ద సందడి కనిపిస్తోంది. పాడుబడి, మూతబడిన రేషన్ షాపుల తలుపులు మళ్లీ తెరుచుకున్నాయి. పేదవాడి ఆశలు, ఆకలి తీర్చే భరోసా కేంద్రంగా నేడు గ్రామాల్లో రేషన్ షాపు పూర్వ వైభవాన్ని సంతరించుకుంది. ఇది మేం తెచ్చిన మార్పు. తెలంగాణ రైతుకు 2022, మే 6న వరంగల్ వేదికగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని మేం మాట ఇచ్చాం. గత ఏడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి కొత్త చరిత్ర రాశాం. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, గత పాలకుల పాపాలు శాపాలై వెంటాడుతున్నా... రైతుల విషయంలో రాజీ పడలేదు. తెలంగాణ రైతును రుణ విముక్తి చేసి, దేశంలో అత్యధిక పంట పండిచే దిశగా ప్రోత్సహించాం. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించాం. కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం. రాష్ట్రంలోని 70 లక్షల, 11 వేల, 184 మంది రైతులకు ఈ సాయం అందించాం. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 1.2 లక్షల మంది రైతులకు కూడా పెట్టుబడి సాయం అందించాం. పండించిన పంటను కొనుగోలు చేస్తూ మేం ఉన్నామన్న భరోసా ఇస్తున్నాం. 7,178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి చివరి గింజ వరకు ధాన్యం కొన్నాం. సన్నాలకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తున్నాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీని కోసం రూ.16,691 కోట్ల సబ్సిడీని విద్యుత్తు సంస్థలకు చెల్లిస్తున్నాం. ఇది రైతుల పట్ల, వ్యవసాయం పట్ల మాకున్న చిత్తశుద్ధి. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగ రాశాం. అన్నదాతల సంక్షేమానికి 1 లక్ష 13 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేశాం. తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. దీనికి రూ.22,500 కోట్లు వెచ్చిస్తున్నాం. రాష్ట్రంలోని నాలుగు ఐటీడీఏ ప్రాంతాల్లో 22,016 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. సామాజిక న్యాయం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉంది. స్థానిక సంస్థలలో...విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను శాసనసభలో ఆమోదించుకున్నాం. 50 రోజుల పాటు సమగ్ర కులగణనను యజ్ఞంలా చేపట్టాం. దీని ఆధారంగా వారికి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించాం. రాష్ట్ర శాసన వ్యవస్థ ఆమోదించిన ఈ బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్ల అమలుకు సహకరించాలని కేంద్రానికి పంపాం. మనం పంపిన బిల్లులపై సత్వరం నిర్ణయం చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా మరోసారి డిమాండ్ చేస్తున్నాం. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా రాష్ట్రంలోని ఎస్సీల్లో ఉన్న 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించాం. గ్రూప్ 1 లో 15, గ్రూప్ 2 లో 18, గ్రూప్ 3 లో 26 కులాలను చేర్చాం. ప్రతి ఏటా ఫిబ్రవరి 4ను 'తెలంగాణ సోషల్ జస్టిస్ డే' గా జరుపుకోవాలని నిర్ణయించాం. మసకబారిన ఆరోగ్య శ్రీ పథకానికి పూర్వవైభవం తెచ్చాం. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆరోగ్య శ్రీ పరిధిని రూ.5 నుండి 10 లక్షలకు పెంచాం. 27 ఎకరాల విస్తీర్ణంలో 2,700 కోట్ల రూపాయల వ్యయంతో నయా ఉస్మానియా ఆస్పత్రి భవన సముదాయాన్ని నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో అనేక చోట్ల వైద్య విద్యా కళాశాలలు నిర్మిస్తున్నాం. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్యారోగ్య రంగంపై 16 వేల 521 కోట్ల రూపాయలు వ్యయం చేశాం.. మహిళా ఉన్నతితెలంగాణ ప్రగతి అనే నినాదంతో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో మేం పని చేస్తున్నాం. బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే మహాలక్ష్మీ పథకం కింద ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించాం. ఈ పథకం కింద ఆడబిడ్డలకు రూ.6790 కోట్లు ఆదా అయ్యింది. ఇటీవలే 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటడం మా విజయాలలో మరో మైలురాయి. రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం, అభివృద్ధి కోసం మా ప్రభుత్వం మొత్తంగా 46,689 కోట్లు సమకూర్చింది.యువత తెలంగాణ శక్తికి ప్రతీక. గడచిన పదేళ్లలో యువతను మత్తుకు బానిసలను చేసే కుట్ర జరిగింది. ఆ కుట్రను మేం ఛేదించాం. ఇవ్వాళ తెలంగాణలో డ్రగ్స్ అనే మాట వినబడటానికి వీలు లేకుండా కఠినంగా వ్యవహరిస్తున్నాం. ఈగల్ పేరుతో ఏర్పాటైన వ్యవస్థ రాష్ట్రం మూల మూలలా నిశితంగా నిఘా పెట్టింది. డ్రగ్స్ మాయగాళ్ల వెన్నులో వణుకు పుట్టిస్తోంది. ఈ 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. మాపై చేస్తున్న విష ప్రచారాన్ని ప్రజలే తిప్పికొట్టాలి. ఏవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా మా లక్ష్యాన్ని నెరవేర్చుతాం. సెంటిమెంట్ తో రాజకీయ లాభం పొందేందుకు కొందరు ప్రయత్నం చేస్తున్నారు. గోదావరి నదీ జలాలలో రాష్ట్ర వాటా సాధిస్తాం. కృష్ణా పెండింగ్ ప్రాజెక్టులు సాధ్యమయినంత త్వరగా పూర్తిచేస్తాం. తెలంగాణ మాగాణాలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇచ్చే ప్రణాళికలతో పెండింగ్ ప్రాజెక్టులను లక్ష్యాలు నిర్దేశించుకుని పూర్తి చేస్తున్నాం. కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటాల సాధనలో రాజీ పడబోం.మన బలం హైదరాబాద్. ప్రపంచ వేదికపై మన బ్రాండ్ హైదరాబాద్. ఈ బలాన్ని మరింత బ్రాండింగ్ చేయాల్సిన అవసరాన్ని గుర్తించాం. అందుకే పలు అంతర్జాతీయ ఈవెంట్లను హైదరాబాద్ లో నిర్వహించేలా నిర్ణయాలు తీసుకున్నాం.

# గంటపాటు ఫామ్‌హౌజ్‌లోనే

**మొదటిపేజీ తరువాయి**

ఫాంహౌజ్ చేరుకున్నారు. అక్కడే సుమారు గంటపాటు కవిత ఉన్నారు. ముందుగా తన తండ్రితో భేటీ అయి మాట్లాడగా.. తరువాత తల్లితో మాట్లాడారు. కుమారుడిని అమెరికాలో గ్రాడ్యుయేషన్లో చేర్పించబోతున్న సందర్భంగా శనివారం అమెరికా కు వెళ్లనున్నట్లు కవిత ఆర్యలు కలిసి కేసీఆర్ దంపతుల ఆశీర్వచనాలు తీసుకున్నారు. అనంతరం అక్కడే లంచ్ చేశారు. తన కుమారుడికి తాత ఆశీర్వాదం తీసుకున్న అనంతరం పలు విషయాలు చర్చించినట్లు తెలిసింది. అనంతరం అక్కడి నుంచి హైదరాబాద్ తిరిగివచ్చారు. అయితే.. ఆమె వెళ్తున్న క్రమంలోనే హరీశ్‌రావు ఫాంహౌజ్‌కు వస్తుండడం కనిపించింది. చిన్న కుమారుడు ఆర్యను కాలేజీలో చేర్పించేందుకు కవిత నేడు అమెరికాకు వెళ్తున్నారు. 15 రోజులపాటు అమెరికాలో ఆమె ఉండనున్నారు. అమెరికాలోని కళాశాలలో ఆర్యను గ్రాడ్యుయేషన్‌లో చేర్పించనుండగా.. శనివారం ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి అమెరికాకు ప్రయాణం కానున్నారు. అమెరికా పర్యటన ముగించుకుని సెప్టెంబర్ ఒకటో తేదీన తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నారు. కాగా.. కవిత అమెరికా పర్యటనకు ఢిల్లీలోని రౌజ్ అవెన్యూ కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. న్యాయస్థానం పాస్‌పోర్ట్ రిలీజ్ చేసింది.అలాగే.. కర్మాన్‌ఘాట్ హనుమాన్ ఆలయ సమీపంలోని పవన్‌పూరి కాలనీలో నిర్వహించిన తీజ్ వేడుకల్లో కవిత పాల్గొన్నారు. స్థానిక బంజారా మహిళలతో కలిసి నృత్యం చేశారు.

## ఈ రోజు, రేపు పలు
# జిల్లాల్లో అతి భారీ వర్షాలు

**హైదరాబాద్, ప్రజాస్వరం**

తెలంగాణ రాష్ట్రంలో రాగల రెండు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అల్పపీడన ప్రభావంతో పలు జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదయ్యే సూచనలున్నాయని తెలిపింది. ఈ రోజు ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.కుమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసినట్లు వాతావరణ కేంద్రం తెలిపింది. రేపు నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఆదిలాబాద్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, వరంగల్, మహబూబాబాద్, హన్మకొండ, వికారాబాద్, మెదక్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది.

# మర్వాడీ గో బ్యాక్

**మొదటిపేజీ తరువాయి**



నుండి ఎందుకు వెళ్లిపోవాలి?''అని ప్రశ్నించారు. మర్వాడీ గో బ్యాక్ పేరుతో హిందూ సమాజాన్ని చీల్చే కుట్రలు మొదలయ్యాయని అన్నారు. హిందూ కుల వృత్తులను దెబ్బతీసేలా మటన్ షాపులు, డ్రై క్లీనింగ్ షాపులను ఒక వర్గం వారే నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మర్వాడీ గో బ్యాక్ ఉద్యమాలు చేస్తే... బీజేపీ పక్షాన ఒక వర్గం నిర్వహించే మటన్ షాపులు, డ్రై క్లీనింగ్ షాపులకు వ్యతిరేకంగా హిందూ కుల వృత్తులను కాపాడుకునేందుకు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. దీంతోపాటు రోహింగ్యాల గో బ్యాక్ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని చెప్పారు. ఈరోజు సాయంత్రం హైదరాబాద్ లోని యూసుఫ్ గూడలో బీజేపీ సెంట్రల్ జిల్లా శాఖ అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా ర్యాలీ'' కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ మటన్ ఎవరు కొట్టాలి? హిందువులైన కటికోళ్లు మటన్ కొట్టాలి. హిందూ రజకులు బట్టలుతుకుతారు. కానీ ఇక్కడ ఏం జరుగుతోంది. నయీం మటన్ షాపు, సలీం డ్రై క్లీన్ షాపులు పెడుతుంటే ఎందుకు స్పందించడం లేదు. హిందూ సమాజాన్ని చీల్చే కుట్ర జరుగుతోంది. రోహింగ్యాలు గో బ్యాక్.. హిందువుల కుల వృత్తులను కాపాడాలని మేం ఉద్యమం చేస్తాం.79వ స్వాతంత్ర్య దినోత్సవాలను పురస్కరించుకుని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా' పేరుతో ర్యాలీలను ఘనంగా నిర్వహిస్తున్నాం. గతంలో కాంగ్రెస్ మూర్ఖత్వ పాలనలో జాతీయ జెండా పండుగను కూడా నిర్వహించుకోలేకపోయాం. జాతీయ జెండా పండుగను కొందరికే పరిమితం చేశారు. నరేంద్రమోదీ వచ్చాక ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను ఎగరేసేలా చర్యలు తీసుకున్నారు. వేలాది మంది బలిదానాలు, లక్షలాది మంది త్యాగాలు, కోట్లాది మంది పోరాటాలవల్ల భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది.నరేంద్ర మోదీ పాలనలో అనేక మార్పులు వచ్చాయి. ఇకపై చరిత్ర చెప్పుకోవాలంటే నరేంద్రమోదీకి ముందు, ఆ తరువాత పాలన అంటూ చెప్పుకునే పరిస్థితి వచ్చింది. 370 ఆర్టికల్ రద్దుతో శ్యామాప్రసాద్ కలలను సాకారం చేశారు. కాశ్మీర్ పై జాతీయ జెండాను ఎగరేయగలుగుతున్నామంటేకొంతమంది కమ్యూనిస్టుల ముసుగులో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు కలిసి ఆడుతున్న నాటకాలివి. మార్వాడీలు హిందూ సనాతన ధర్మాన్ని కొనసాగిస్తున్నారు. వాళ్లు ఏనాడూ తెలంగాణ సంపదను దోచుకోలేదు. కొంత మంది మాదిరిగా తెలంగాణను దోచుకోలేదు. ఏనాడూ అధికారం కోసం పాకులాడలేదు. వాళ్లు వ్యాపారాలు చేస్తూ తెలంగాణ జీడీపీని పెంపులో కీలక పాత్ర పోషించాలి. ఈ దేశంలో ఏ ప్రాంతంలోనైనా నివసించే హక్కుంది. తెలంగాణలో ఇతర రాష్ట్రాలవాళ్లు చాలా మంది ఉన్నారు. వాళ్లు ఉండకూడదని అంటున్నారా?సిగ్గుండాలే. ఇతర దేశాల నుండి వచ్చిన రోహింగ్యాల గురించి ఎందుకు మాట్లాడటం లేదు? హైదరాబాద్ లో ఎంతో మంది రోహింగ్యాలు పాతబస్తీని అడ్డాగా మార్చి ఐఎస్ఐ కార్యకలాపాలను సాగిస్తున్నట్లు నివేదికలు వస్తున్నాయి. రోహింగ్యాలవల్ల ఎప్పటికైనా తెలంగాణకు ప్రమాదముందని నివేదికలు వస్తున్నా ఎందుకు పట్టించుకోవడం లేదు?మటన్ ఎవరు కొట్టాలి? హిందువులైన కటికోళ్లు మటన్ కొట్టాలి. హిందూ రజకులు బట్టలుతుకుతారు. కానీ ఇక్కడ ఏం జరుగుతోంది. నయీం మటన్ షాపు, సలీం డ్రై క్లీన్ షాపులు పెడుతుంటే ఎందుకు స్పందించడం లేదు. హిందూ సమాజాన్ని చీల్చే కుట్ర జరుగుతోంది. రోహింగ్యాలు గో బ్యాక్.. హిందువుల కుల వృత్తులను కాపాడాలని మేం ఉద్యమం చేస్తాం.ఓట్లను తొలగించేది, చేర్పించేది ఎన్నికల సంఘం పని. ఓట్లకు బీజేపీకి సంబంధం ఏముంది? ఎన్నికల సంఘం రాజ్యాంగ బద్ద సంస్థ. నిజంగా ఓట్ల చోరీ మా చేతుల్లో ఉంటే మాకు 240 ఎంపీ సీట్లు మాత్రమే ఎందుకు వస్తాయి? అన్నీ సీట్లలో గెలిచేవాళ్లం కదా? తెలంగాణ, కర్నాటకలో బీజేపీయే అధికారంలోకి వచ్చేది కదా? నేనడుగుతున్నా తెలంగాణలో ఓట్ల చోరీ చేసే కాంగ్రెస్ గెలిచిందా? ఓట్ల చోరీ చేసే కర్నాటకలో గెలిచిందా? ఓట్ల చోరీ చేసే ఇండీ కూటమి 230 ఎంపీ సీట్లను గెలుచుకుందా? మీరు గెలిస్తే ప్రజాస్వామ్యం.. ఓడిపోతే ఓట్ల చోరీ జరిగినట్లా? వాళ్లు చేస్తే సంసారం... మేం చేస్తే వ్యభిచారమా? ఇదేం పద్దతి?అంతెందుకు... పాతబస్తీలో అడ్డగోలుగా దొంగ ఓట్లున్నాయని అనేక ఆందోళనలు చేస్తున్నారు. ఒక్క ఇంటిలో 300 ఓట్లున్నాయి? వాటిని తీసేయాలా? వద్దా? కాంగ్రెస్ సమాధానం చెప్పాలి. వాటిని మీరు ఎందుకు తొలగించాలని ఎందుకు ఈసీకి చెప్పడం లేదు?60 ఏళ్లు కాంగ్రెస్ పార్టీ దేశాన్ని దోచుకుంది. 11 ఏళ్ల పాటు బీజేపీ అధికారంలో ఉంటే కాంగ్రెసోళ్లు ఓర్వలేకపోతోంది. ఇష్టమొచ్చినట్లు ఆరోపణలు చేస్తోంది. రాహుల్ గాంధీ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ బతుకు కుక్కలు చింపిన విస్తరిలా మారింది. ఇకనైనా తీరు మార్చుకోకపోతే ఆ పార్టీకి పుట్టగతులుండవని హెచ్చరించారు.

# ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు



**మెదక్ ఆగస్టు 15 (ప్రజా స్వరం):**

స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రం లో ప్రెస్ క్లబ్ భవనం వద్ద ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దొంతి నరేష్ గౌడ్ మహనీయుల చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుల త్యాగాల ఫలితంగా స్వేచ్ఛ భారతం సాధ్యమైందని అన్నారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని వారి బాటలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ప్రసాద్, కోశాధికారి సంగమేశ్వర్, సభ్యులు గోపాల్ గౌడ్, సురేందర్ రెడ్డి, రెహమద్ అలీ, ఇంతియాజ్, యాదగిరి, లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, శ్రీనివాస్, ఉశయ్య, అల్లాడి శేఖర్, రాహుల్, కార్తీక్, ఫణి రాజ్, సుభాష్, వంశీ,రాఘవులు, రఘు, రాజు, యూసఫ్, హమీద్, శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

# మెదక్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో..



**మెదక్ ఆగస్టు 15 (ప్రజా స్వరం) :**

స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి మహాత్మ గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎందరో మహానుబావుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. దేశానికి త్యాగమూర్తుల చేసిన సేవలు, త్యాగాలు మరువలేనివన్నారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, బట్టి జగపతి, జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు లావణ్య రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సిహెచ్. హనుమంత్ రెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ విశ్వం, కిషోర్, జయరాజ్, ఆర్కె శ్రీనివాస్, మాయ మల్లేశం, చంద్రకళ, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజా గౌడ్,నాయకులు లింగారెడ్డి, సోములు ప్రభు రెడ్డి, మోచి కిషన్ చింతల నర్సింలు, గౌస్, గోవింద్, శేఖర్ గౌడ్ మహ్మద్, జుబర్ అహ్మద్, కృష్ణ, సాయిలు,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగ ఫలితమే స్వేచ్ఛ భారతం



**మెదక్ ఆగస్టు 15 (ప్రజా స్వరం) :**

79 వ స్వాతంత్రం దినోత్సవం పురస్కరించుకుని మెదక్ జిల్లా బీజేపీ జిల్లా కార్యాలయం వద్ద జిల్లా బీజేపీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క వ్యక్తి దేశభక్తి తో తమ ఇంటి పైన జాతీయ జెండా ను గౌరవంగా కట్టుకోవాల్సిన అవసరం ఏదైనా ఉందని అన్నారు. భారతదేశ స్వాతంత్రం కోసం మహనీయుల అనేక మంది త్యాగాలు చేసిన కృషి, ప్రాణత్యాగాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుభాష్ గౌడ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సతీష్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్, అసెంబ్లీ కన్వీనర్ మధుసూదన్, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, జిల్లా నాయకులు సిద్ధిరాములు, రంజిత్ రెడ్డి, ఆకుల ప్రభాకర్, శివ, కల్కి నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, ఆకుల రాము, బీజేవైఎం రాహుల్, సన్నీ, సాయికిరణ్, సాయి కుమార్ పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన స్వాతంత్ర్య సంబరాలు



**శామీర్ పేట ఆగస్టు 15(ప్రజాస్వరం) :**

మూడుచింతలపల్లి మున్సిపాలిటీ లక్ష్మాపూర్ గ్రామంలోని ప్రైమరీ పాఠశాలలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రైమరీ ప్రధానోపాధ్యాయురాలు సప్న రెడ్డి ఆధ్వర్యములో జరిగిన ఈ వేడుకలలో విద్యార్థిని, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఇక్కడ పనిచేస్తున్న టీచర్స్ అందరు బహుముఖ ప్రజ్ఞావంతులు కావడం వలన విద్యార్థుల ఆట పాటలు అందరిని కట్టిపడేశాయి. అలాగే ప్రైమరీ స్కూల్ ని దత్తత తీసుకున్న ఐఐఎల్ కంపెనీ వారి ఆధ్వర్యములో ఏర్పాటు చేసుకున్న స్టేజ్ ని గ్రామ పెద్దల సమక్షంలో టీచర్స్ తో కలిసి ప్రధానోపాధ్యాయురాలు స్వప్న రెడ్డి ప్రారంభించారు.ప్రైమరీ స్కూల్ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తున్న దాతలు, యువనాయకులు క్యాతం మధు క్రిష్ణను, మాజీ ఎంపీటీసీ పారుపల్లి నాగరాజు ను, అన్ని విషయాలలో పాఠశాలకు చేదోడు వాదోడు గా వున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బండి జగన్నాథంను, ఐఐఎల్ కంపెనీతో మాట్లాడుతూ అన్ని విషయాలలో తనవంతు సహాయం చేస్తున్న సీనియర్ నాయకుడు మంద స్వామిని ఉపాధ్యాయులు అందరు కలిసి సన్మానించారు. ఈ వేడుకలను విజయవంతము చేసినందుకు యువ నాయకుడు క్యాతం మధు క్రిష్ణ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు అందరు పాఠశాల ఉపాధ్యాయులందరికి సన్మానం చేసి, భవిష్యత్తులో కూడా ఇదేవిధమైన స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు. విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలకు దీటుగాపోటీపడుతున్నారని, ఎటువంటి సహాయం కావాలన్న అందరం కలిసి అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమములో ఎస్జీటి సాయి ఐశ్వర్య , టీచర్స్ అనిత, వినోద, కుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కటికల గోపి, నాయకులు బండి రవి, దప్పు సురేష్, పారుపల్లి ఎల్లం, జయాల పాండు, శ్రీనివాస్ చారి, తోట ప్రవీణ్, ఏఏపిసి ఛైర్మెన్, సుజిత్ పాల్, శేఖర్, కొమ్ము రాములు, కృష్ణ, ఐఐఐ కంపెనీ ప్రతినిధులు, విద్యార్థుల తల్లి తండ్రులు, సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

## గౌతమి టాలెంట్ స్కూల్‌లో జెండా ఆవిష్కరించిన పురం మహేశ్వర్ ముదిరాజ్

**మనోహరబాద్, (ప్రజాస్వరం):**

స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మనోహరాబాద్ మండలంలో ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఆవిష్కరించగా కాలనీలలో కాలనీ పెద్దలు కుల సంఘాల ప్రతినిధులు జండావిష్కరించారు. కాళ్లకల్ లోని గౌతమి టాలెంట్ స్కూల్లో బీజేపీ నాయకులు, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్ జండా ఆవిష్కరించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీరబోయిన గోపాల్ ముదిరాజ్ ప్రముఖుల ఫోటోలకు పూలమాలలు వేశారు. అనంతరం విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ తోపాటు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. అంతకు ముందు కాలకల్ గ్రామంలో గల గ్రామపంచాయతీ వద్ద జరిగిన వేడుకల్లో పాల్గొని పురవీధుల్లో జరిగిన జెండావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో వార్డు సభ్యులు రామచందర్, మాజీ వార్డు సభ్యుడు గుజుల్ల స్వామి తోపాటు యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.











# అంగన్వాడీ పిల్లలకు కుర్చీలు అందజేత



**చిన్న శంకరంపేట, (ప్రజా సర్వం) :**

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం టి మందపూర్ తండాలో 79 వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అంగన్వాడి పిల్లలకు కుర్చీలు అందజేసిన టీ మాందాపూర్ తాండ యువకులు,ఈ సందర్భంగా అశోక్ నాయక్ గారు మాట్లాడుతూ నేటి బాలలే...రేపటి పౌరులు అని గుర్తు చేస్తూ విద్యార్థులు చదువులో మెరుగైన ఫలితాలు సాధించాలని వారిని ప్రోత్సహించి,పాఠశాల ఆవరణలో మంచి పర్యావరణాన్ని వారికి అందిస్తే పిల్లలు కూడా చదువులో రాణిస్తారని గుర్తు చేస్తూ పిల్లలకి అంగన్వాడి టీచర్ సమక్షంలో కుర్చీలు అందజేయడం జరిగిందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో తండా యువ నాయకులు అశోక్ నాయక్ రవి నాయక్ శేఖర్, సుమన్ బద్రి నాయక్ మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు చంద్రపాల్ రాజేష్ బాలకృష్ణ రవి మోహన్ మరియు తాండ పెద్దమనుషులు పాల్గొన్నారు.

# అఖిల పక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో..



**శామీర్ పేట ఆగస్టు (ప్రజాస్వరం) :**

79 వ స్వాతంత్రం దినోత్సవం సందర్భంగా తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్ ప్రైమరీ స్కూల్ దగ్గర అఖిల పక్ష పార్టీలు,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో మాజీ సైనికులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, పుర ప్రముఖులు,పలు యూత్ ల సభ్యులు, తదితరులు హాజరై మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి అనంతరం మాజీ సైనికులు నానిగళ్ళ లక్షణ్ జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. వారితో పాటు మాజీ సైనికులు గడ్డమీది స్వామి హాజరైనారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అల్వాల్ సొసైటీ డైరెక్టర్ యన్ యాదగిరి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి మహిపాల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఇ శ్రీనివాస్ ముదిరాజ్, మాజీ ఉప సర్పంచ్ తిరుపతి శంకర్ గౌడ్, మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పట్నం నర్సింహా రెడ్డి, రామాలయం మాజీ చైర్మన్ పి వీరా రెడ్డి గారు,మాజీ కౌన్సిలర్ పి నర్సింగ్ రావు గౌడ్, రామాలయం ధర్మకర్తలు ఏ భారతి, యన్ హరిగోపాల్, జి హరికృష్ణ, డాక్టర్ రామ రావు మాజీసభ్యులు డి ప్రకాష్ గౌడ్, జి శ్రీనివాస్, అనంత్ రెడ్డి, రామాలయం మాజీ ధర్మకర్త పట్నం నర్సింహా రెడ్డి, నాయకులు బి నర్సింగ్ రావు, ఆర్ నాగరాజు గౌడ్, డి మహేష్ గౌడ్, పి ఆనంద్, యస్ దుర్గయ్య , పి సాయిలు, డి సాయి కుమార్ పలు యూత్ సభ్యులు పురప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాతం రవికి ఘన సన్మానం

**శామీర్ పేట, ఆగస్టు 15(ప్రజాస్వరం):**

ఉమ్మడి శామీర్ పేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు క్యాతం రవిని మూడుచింతలపల్లి మండల రెవెన్యూ తహశీల్దార్ వెంకటనరసింహారెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా వార్త కథనాలు ప్రచురించాలని సూచించారు. ఈ సందర్భంగా 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సునీల్ కుమార్, ఆర్ఎ అన్వేశ్, ఏఎస్ఐ అమృత, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




# వైభవంగా ప్రేమ్ సింగ్ మహారాజ్ విగ్రహం ప్రతిష్టాపన మహోత్సవం

## మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ రావు

**రామయంపేట. 15.( ప్రజా సర్వం) :**

మెదక్ జిల్లారామాయంపేట మండలం జమ్లా తండాలో శుక్రవారం మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు పర్యటించారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన దీక్ష గురువు ప్రేమ్ సింగ్ మహారాజ్ విగ్రహం ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రేమ్ సింగ్ మహారాజ్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే అన్ని గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. రాబోవు రోజుల్లో మరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని మరో మూడు సంవత్సరాల కాలంలో అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేశామని, రైతు భరోసా డబ్బులు చెల్లిస్తున్నామన్నారు. నిరుపేదలందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తూ వారి ఆకలి తీరుస్తున్నామని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో తన సొంత ఖర్చులతో పాటు ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు చౌదరి సుప్రభాత్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి,పూజారి హన్మ్య మహారాజ్, సఖివత్ కులియా మహారాజ్, బానోత్ అనిల్, మాలోత్ రాంచందర్ నాయక్,బిక్యా నాయక్, బండారి మహేందర్ రెడ్డి, పాండు నాయక్, బన్సీ నాయక్, అశోక్ నాయక్. మాజీ ఉప సర్పంచ్ శివ ప్రసాద్ రావు, హనుమంతరావు.తదితరులు పాల్గొన్నారు.





# నేటి బాలలే.. రేపటి పౌరులు..

- **వరుణ్ హైస్కూల్ లో రెప రెప లాడిన మువ్వన్నెల జెండా....**
- **జెండా ఎగురవేసిన ఎంపీపి. సి.వీరనారాయణరెడ్డి..**

బ్రహ్మంగారిమఠం ,ప్రజాస్వరం

నేటి బాలలే రేపటి పౌరులని బ్రహ్మంగారి మఠం మండల ప్రజా పరిషత్తు అధ్యక్షులు చిలేఖాంపల్లి వీరనారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వరుణ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఆయన పాల్గొని మువ్వన్నెల జెండాను ఎగరు వేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ వీరనారాయణరెడ్డి విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 1947 ఆగస్టు 14 వ తారీకు అర్ధరాత్రిన మనకు స్వాతంత్రయాన్ని బ్రిటిష్ వారు ప్రకటించారని అప్పటినుండి మనకు మనమే రాజ్యాంగాన్ని సిద్ధం చేసుకుని మన దేశాన్ని మనమే పాలించుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ఆనాడు ఎందరో మహానుభావులు మహాత్మా గాంధీ ,జవహర్లాల్ నెహ్రూ, లాలా లజపతిరాయ్, ఝాన్సీ లక్ష్మీదేవి, సర్దార్ వల్లభాయ్ పటేల్ ,శివాజీ ,అల్లూరి సీతారామరాజు ,తదితర ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే మనకు స్వతంత్రత వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఆనాటి నుండి ఈనాటి వరకు మనం మూడు రంగుల జెండా ను ఆగస్టు 15న ఎగురవేసుకొని జెండా పండుగను జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు. యావత్ భారతదేశం అంతటా ఈ జెండా పండుగను ప్రజలందరూ ఎంతో అంగరంగ వైభవంగా ఆనందంగా నిర్వహించుకుంటున్నామని ఆయన తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్న చందంగా విద్యార్థినీ విద్యార్థులందరూ చదువులో బాగా రాణించి ఉన్నత స్థాయికి ఎదిగి ఉన్నతాధికారులుగాను, రాజకీయ నాయకులగాను ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. అలా మీరందరూ ఉన్నత స్థాయికి ఎదగాలంటే మొక్కై వంగనిది మానై వంగునా అన్న చందంగా మీరు కూడా చిన్నప్పటి నుంచే మంచి క్రమశిక్షణతో ఓ పద్ధతి ప్రకారం ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల పర్యవేక్షణలో బాగా చదవి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. వరుణ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ ఎలిచర్ల వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ మన స్వతంత్ర కోసం ఎందరో మహానుభావులు పోరాటాలు చేసి జైళ్లకు వెళ్లారని మరికొందరైతే తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేసి అసువులు బాషారని అటువంటి మహానుభావులను మనం ఇప్పుడు స్మరణకు తెచ్చుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు అందరూ అంకితభావంతో గురువులు చెప్పిన అంశాలను గుర్తుపెట్టుకొని మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అప్పుడే మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు ,విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు మీరు మంచి పేరు తెచ్చినట్టు అవుతుందని తెలిపారు. అంతకుముందు విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల నుంచి ర్యాలీగా బయలుదేరి పురవీధులలో విద్యార్థిని, విద్యార్థులు మూడు రంగుల జెండాలను చేత పట్టుకుని, డప్పు వాయిద్యాలు వాయిస్తూ బోలో స్వతంత్ర భారత్ మాతాకీ జై, జై భారత్, జై జై భారత్, వుయ్ లవ్ ఇండియా అనే నినాదాలతో ,కేరింతలు కొడుతూ పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అనేక రకాలైన దేశభక్తి గేయాలను ఆలపిస్తూ సూపర్లను విద్యార్థినీ విద్యార్థులు ఆకట్టుకున్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో అనేకమంది విద్యార్థినీ విద్యార్థులు దేశం కోసం పోరాడిన అనేకమంది మహానుభావుల గురించి మాట్లాడారు. పంద్రాగస్టు సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులందరికీ పాఠశాల కరస్పాండెంట్ ఎలిచెర్ల వెంకటరమణారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ప్రణయ్ కుమార్ ల ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు. ఆ తర్వాత విద్యార్థినీ విద్యార్థులకు మిఠాయిలను పంపిణీ చేశారు. అనంతరం జాతీయ గీతం ఆలాపన చేసి ఈ కార్యక్రమాన్ని ముగించి పాఠశాలకు సెలవుల ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రామయ్య, ఓబుళపతి ,నాగార్జున ,బాలసుబ్బయ్య ,సందీప్ కుమార్ ,రవికాంత్ రెడ్డి ,పివి కళ్యాణి సుభాషిని, సౌజన్య, సునీత, భారతి తదితరులు పాల్గొని విజయవంతం చేసినందుకు కరస్పాండెంట్ వెంకటరమణారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అంబేద్కర్ కోనసీమలో అరుదైన ఆనంద ఘట్టం

- **ఒకే కాన్పులో ముగ్గురు శిశువులకు జన్మ**

కొత్తపేట,ప్రజాస్వరం

అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలోని భాస్కరా పిల్లల ఆసుపత్రిలో అరుదైన సంఘటన చోటుచేసుకుంది. అమలాపురం ఈదరపల్లికి చెందిన కుంపట్ల దుర్గ - సతీష్ దంపతులకు పెళ్లయి రెండు సంవత్సరాలైనా సంతానం కలగలేదు. తదుపరి, వారు కొత్తపేటలోని భాస్కరా చిల్డ్రన్స్ ఐవీఎఫ్ ఆసుపత్రి డాక్టర్ ప్రదీప్తి కరణను సంప్రదించగా, ఆమె వైద్యంతో గర్భధారణ సాధ్యమైంది. స్కానింగ్లో ఒకే గర్భంలో ముగ్గురు పిల్లలు ఉన్నట్లు గుర్తించి, ఇది కొంత ప్రమాదమని వైద్యులు హెచ్చరించారు. అయితే తల్లిదండ్రులు ధైర్యంగా ముందుకు వచ్చారు. ఎనిమిదో నెలలో నొప్పులు రావడంతో, డాక్టర్ ప్రదీప్తి కరణ బృందం ఆపరేషన్ చేసి సురక్షితంగా ముగ్గురు పసికందులను బయటకుతీశారు. మొదట అమ్మాయి. తరువాత అబ్బాయి. చివరిగా అమ్మాయి పుట్టింది. ప్రస్తుతం తల్లి, పిల్లలు క్షేమంగా ఉన్నారు. పిల్లలను అదే ఆసుపత్రిలోని పిల్లల వైద్యులు మెంటే శ్రీధర్ ప్రత్యేక పర్యవేక్షణలో పరిశీలిస్తున్నారు.ఇదే ఆసుపత్రిలో గతంలో కూడా ఒకే కాన్పులో ముగ్గురు అమ్మాయిలు పుట్టిన సంఘటన చోటుచేసుకుంది.తాజాగా ముగ్గురు పిల్లలు పుట్టడంతో తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# జిల్లా ప్రజలకు పోలీస్ అధికారులకు సిబ్బందికి 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

- **పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ**

సిద్దిపేట,ప్రజాస్వరం

పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. భారత దేశమంతటా ఆనందంగా జరుపుకుంటున్న స్వాతంత్ర్య దినోత్సవానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని మనం ఒక అందమైన ప్రశాంతమైన జీవితాన్ని ఇవ్వడానికి ఎంతో మంది త్యాగధనుల పుణ్యఫలం స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగం వలన స్వాసంత్రం సిద్ధించిందని స్వాతంత్ర్య వచ్చిన స్వయం పాలనలో మన దేశం ఎంతో అభివృద్ధి చెందిందని మనము కూడా ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ నీతి నిజాయితీగా సేవలు అందిస్తామని తెలిపారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పోలీసులు నిరంతరం శాంతిభద్రతలు కాపాడటంలో ఎంతో శ్రమించి ప్రజల ధన, మాన ప్రాణాలను కాపాడటం లో తమ ప్రాణాలను పణంగా పెట్టి ఎందరో వీర జవాన్లు ఉగ్రవాదులు, తీవ్రవాదులు మరియు ఇతర సంఘ విద్రోహ శక్తులతో పోరాడి వారి ప్రాణాలను త్యాగం చేసినారు. పోలీస్ జవాన్లు నిర్వహించే మీకు మేమున్నామని భరోసా ఇస్తూ ,సిద్ధిపేట పోలీసులు ప్రదర్శిస్తున్న ఈ కవాతు మనకు నిదర్శనం,సిద్దిపేట రిజర్వ్ ఇన్స్పెక్టర్ కార్తీక్ నేతృత్వంలో చక్కని క్రమశిక్షణతో తమ



అడుగులలో అడుగులు వేస్తూ చేతులను చక్కగా ఊపుతూ వారి బుజ బలాన్ని ప్రదర్శించినారు. తెలంగాణ పోలీసులు దేశంలోనే అత్యున్నత ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్న పోలీస్ వ్యవస్థగా పేరు పొందినది. పోలీసు కమిషనర్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లాలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టి ప్రజల ఆదరాభిమానాలు చూరగొనడం జరుగుతుంది. ప్రతి గ్రామానికి గ్రామ పోలీస్ అధికారిని కేటాయించి పరిష్కరించదగిన చిన్న చిన్న సమస్యలను గుర్తించి గ్రామములోనే ప్రజల సహకారంతో పరిష్కరిస్తున్నారు.

**తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, మరియు పోలీస్ కమిషనర్ కర్రకమ్ములచే ప్రశంసా పత్రాలు అందుకున్న పోలీసు అధికారులు సిబ్బంది.**

సిహెచ్. విద్యాసాగర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్,
సిహెచ్. రమేష్, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్,
ఈ. కిరణ్, ఎస్బి ఇన్స్పెక్టర్,
ఎస్ కే లతీఫ్, సిఐ తొగుట,
యం. శ్రీను, సిఐ సిద్దిపేట రూరల్,
పి. శ్రీధర్ గౌడ్, ఇన్స్పెక్టర్ ఐటీ సెల్,
పి. మల్లేష్ గౌడ్, ఇన్స్పెక్టర్ కంట్రోల్ రూమ్,
బి. పూర్ణచందర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్,
పి. శ్రీనివాస్, ఎస్ఐ కుకునూరుపల్లి,
ఎల్. రాజు ఎస్ఐ కొమరవెల్లి,
జి. పద్మారావు, ఏఎస్ఐ ఎస్బి,
సయ్యద్ ఖాజా, హెడ్ కానిస్టేబుల్ జగదేవపూర్ పిఎస్,
బి యాదయ్య, హెడ్ కానిస్టేబుల్ సిసిఎస్ సిద్ది పేట,
ఏ భాగ్య, సిసిఆర్బి సిద్దిపేట,
కె. మల్లికార్జున్ ఏఆర్ హెడ్ కానిస్టేబుల్,
యం. శ్రీనివాస్, కానిస్టేబుల్ త్రీ టౌన్,
కె. బాబు, కానిస్టేబుల్ త్రీ టౌన్
యస్. రవి కానిస్టేబుల్ రాజగోపాలపేట,
వి. రాంజీ కానిస్టేబుల్ దుబ్బాక,
పి. రాజిరెడ్డి కానిస్టేబుల్ దుబ్బాక,
ఎస్. రమేష్ కానిస్టేబుల్ కుకునూరుపల్లి,
యం. నరేందర్, కానిస్టేబుల్ గజ్వేల్,
పి. అనిల్ కానిస్టేబుల్ హుస్నాబాద్,
బి. కుమార్ కానిస్టేబుల్ హుస్నాబాద్,
కె. రమేష్ కానిస్టేబుల్ కొమరవెల్లి,
టి. కరుణాకర్ కానిస్టేబుల్ కొమరవెల్లి,
పి. ప్రకాష్ కానిస్టేబుల్ మహిళా పోలీస్ స్టేషన్,
ఏ. స్వామి, కానిస్టేబుల్ ఎస్బి,
ఎం. వెంకట్ కానిస్టేబుల్ ఎస్బి,
ఐ. యాదగిరి కానిస్టేబుల్ ఎస్బిఐ,
ఎం. రాజిరెడ్డి కానిస్టేబుల్ ఐటీ సెల్,
కోల రాజు కానిస్టేబుల్ ట్రాఫి,క్
వి. విష్ణు జూనియర్ అసిస్టెంట్ సిపిఓ,
పి. ఆనంద్ కుమార్ రికార్డ్ అసిస్టెంట్ సిపిఓ,
వి. శ్రీకాంత్ ఏఏఓ ఇంటలిజెన్స్,
బి. ప్రశాంతి, ఏఆర్ మహిళ కానిస్టేబుల్
పి. నరేష్ ఏఆర్ కానిస్టేబుల్,
ఎం. సతీష్, హోంగార్డ్ సిఎస్బి
ఎం. స్వప్న మహిళా హోంగార్డు అక్కన్నపేట పిఎస్,

ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసిపి రవీందర్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్, ఇన్స్పెక్టర్లు వాసుదేవ రావు, ఉపేందర్, విద్యాసాగర్, ప్రవీణ్ కుమార్,రమేష్, శ్రీధర్, సీఐలు లతీఫ్, శీను, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు దేశ అభివృద్ధికి కృషి చేయాలి

- **టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు**

మంథని,ప్రజాస్వరం

దేశ భక్తి భావనతో ప్రతి పౌరుడు దేశ అభివృద్ధికి కృషి చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు పిలుపునిచ్చారు. శుక్రవారం 79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మంథని మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని పోలీస్ స్టేషన్ సమీపంలోని కాంగ్రెస్ పార్టీ జెండా గద్దె వద్ద, మంథని టాటా ఏసీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో, ఫ్రెండ్స్ క్లబ్ యూనియన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన స్వాతంత్ర్య సంగ్రామ వీరులను స్మరించుకుంటూ నివాళులర్పించారు.అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలని శ్రీనుబాబు పంపిణీ చేశారు



.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు పోలు శివ, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న సింగల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మంథని మాజీ సర్పంచ్ ఓడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట్రు రమాదేవి, ఏఎంసి మాజీ చైర్మన్లు శ్రీరాంబట్ల సంతోషిని, ఆజీమ్ ఖాన్, నాయకులు కొండ శంకర్, గోటికార్ కిషన్ జీ, శ్రీపతి బానయ్య, మంథని సత్యం, తోకల మల్లేష్, గుండా రాజు, మంథని శ్రీనివాస్, ఆరెల్లి కిరణ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, నాయకులు ఎరుకల ప్రవీణ్, ఎరుకల రమేష్ బాబు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# దేశ బాధ్యతను గుర్తు చేసుకునే రోజు

- **పవన్ కళ్యాణ్**

కాకినాడ,ప్రజాస్వరం

కాకినాడ పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆయన సతీమణి లిజనోవాపాల్గొన్నారు... జాతీయ పతకాన్ని ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వేలాది మంది అమరుల త్యాగాల ద్వార వచ్చిన ఈస్వాతంత్ర్యం వేడుకల వేళ తాము ఆనందించాల్సిన దానికంటే,దేశ బాధ్యతను గుర్తు చేసుకునే రోజు అని , ఇలాంటి బాధ్యతే తనను ఈ రోజు ఈ స్థానంలో నిలబెట్టిందని గుర్తు చేశారు. అలాగే కాకినాడ జిల్లాకు చెందిన పలువురు స్వాతంత్ర్య యోదులను డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్ గుర్తు చేశారు. దీంతో పాటుగా కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, డొక్క సీతమ్మ గారి పేరు మీద మధ్యాహ్న భోజనం, ప్రభుత్వం అందిస్తున్న పలు పథకాల గురించి పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రభుత్వం ప్రారంభించడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శన్మోహన్, ఎస్పీ బిందు మాధవ్,జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# చంద్రబాబు, మోడీ కలిసి ప్రజాస్వామ్యాన్ని కూని చేసారు

విజయవాడ,ప్రజాస్వరం

అంధ్రరత్న భవన్ లో జాతీయ పతాకాన్ని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఆవిష్కరించారు. షర్మిలా మాట్లాడుతూ నయా భారత్ కాదు.. మోడీ చేతిలో దగా పడ్డ దగా భారత్. మోడీ చెర నుంచి దేశాన్ని విడిపించే మరో స్వాతంత్ర్య పోరాటం చేయాల్సి ఉంది. దేశాన్ని కార్పొరేట్లకు దాచిపెట్టి, ఆర్ఎస్ఎస్ రాజ్యాగాన్ని అమలు చేయడమా నయా భారత్ అంటే ? కుప్పంలో జగన్ ప్రజాస్వామ్యాన్ని ఆనాడు ఖూనీ చేశారు.. నేడు చంద్రబాబు పులివెందులలో అదే చేశారని అన్నారు. ఇద్దరు కలిసి ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వాళ్లే. ఇద్దరికి పెద్ద తేడాలేదు. రిగ్గింగ్ చేయడం అంటే వీళ్ళు తాలిబన్ లతో సమానమేనని అన్నారు. అనాడు ఈ దేశం బ్రిటిష్ చేతిలో బంధి అయ్యింది. ఇప్పుడు మళ్ళీ మోడీ చేతిలో బంధి అయ్యింది . బీజేపీ చేతిలో దేశం బంధి అయ్యింది. మోడీ నయా భారత్ అనడం విడ్డూరం. ఎక్కడుంది నయా భారత్ ? ఏమిటి నయా భారత్ ? ఆర్ఎస్ఎస్ జెండా,అజెండా అమలు చేయడం నయా భారత్ అంటారా ? రాజ్యాంగం మార్చాలని చూడటం నయా భారత్ అంటారా ? మతం పేరుతో చిచ్చు పెట్టీ చలి కాచుకోవడం నయా భారత్ నా ? మణిపూర్,గోద్రా అల్లర్లు సృష్టించడం నయా భారత్ అంటారా ? ఈ రోజు వరకు మణిపూర్ లో రాష్ట్రపతి పాలన ఇదేనా నయా భారత్ ? దేశ సంపదను అదానీ లాంటి వాళ్లకు కట్టబెట్టడం నయా భారత్ అంటారా ? మోడీ నీ ప్రశ్నిస్తే ప్రతిపక్ష నేతలను సైతం జైళ్లో పెట్టడం నయా భారత్ అంటారా ? మోదీని ప్రశ్నిస్తే సిబిఐ ఈడీ నీ ఉసి గొలపడం నయా భారత్ అంటారా అని అన్నారు. చివరికి మోడీ కోసం ఎన్నికల కమిషన్ ను కూడా కలుషితం చేశాడు. ఇది నయా భారత్ కాదే...దగా భారత్. మోడీ చేతిలో దగా పడ్డ దగా భారత్. మోడీ చెర నుంచి ఈ దేశాన్ని విడిపించేందుకు మరో స్వతంత్ర పోరాటం చేయాల్సిన అవసరం ఉంది. ఈ పోరాటాన్ని రాహుల్ గాంధీ ఎత్తుకున్నాడని అన్నారు. ఈ దేశాన్ని కాంగ్రెస్ పార్టీ కాపాడుతుంది. కుప్పంలో వైసీపీ చేసిందే..పులివెందులలో టీడీపి P చేసింది. జగన్ కి చంద్రబాబు కి పెద్ద తేడాలేదు. కుప్పంలో అనాడు జగన్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ఇప్పుడు పులివెందుల లో చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ఇద్దరు కలిసి ఎన్నికల్లో ప్రజాస్వాయాన్ని ఖూనీ చేశారు. ఇద్దరికి పెద్ద తేడా లేదు. ఎన్నికల్లో తాలిబన్ల లెక్క వ్యవహరిస్తున్నారు. ఇద్దరు కలిసి మోడీ కోసం పని చేస్తున్న వాళ్లే . ఒకరిది బహిరంగ పొత్తు. మరొకరిది అక్రమ పొత్తు. మోడీతో ఇద్దరిది అలయ్ బలయ్. రాష్ట్ర ఎంపీలు మొత్తం బీజేపీ ఊడిగం చేస్తున్న వాళ్లే. రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ బలపడాలి. ప్రజాస్వామ్యం బ్రతకాలి అంటే కాంగ్రెస్ రావాలి. మోడీ ఓటు చోరీ తో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తే జగన్ మాట్లాడారని అన్నారు.



# చిరంజీవి బ్లడ్ బ్యాంక్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- **జాతీయ జెండాను ఆవిష్కరించిన మెగాస్టార్ చిరంజీవి**

దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు హైదరాబాద్ లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్ లో ఘనంగా జరిగాయి. మెగాస్టార్ చిరంజీవి వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెండా వందన కార్యక్రమంలో అల్లు అరవింద్, సాయి ధరమ్ తేజ్, సుస్మిత, మెగా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ షేర్ చేశారు.ప్రతి భారతీయుడికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. మన పూర్వీకులు సాధించిన ఈ విలువైన స్వాతంత్ర్యాన్ని ఆనందంగా జరుపుకుందాం. ఈ స్వేచ్ఛ మన ప్రతిభ, అభివృద్ధికి బలాన్ని ఇచ్చి, మన దేశం ఎప్పటికీ ముందుకు సాగడానికి దోహదం చేయాలి. జై హింద్.



## బూరుగుపల్లిలో బీఆర్ ఎస్ జాతీయ జెండా ఎగురవేసిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి, ప్రజాస్వరం

ఎంతోమంది త్యాగమూర్తుల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా కరీంనగర్ జిల్లా గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామం లోని బిఆర్ఎస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఆవరణలో చొప్పదండి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ బీ ఆర్ ఎస్ నాయకులతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరణ చేసారు. అనంతరం అయన మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఎన్నో మైలు రాళ్లను దాటుకొని భారత్ ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచిన దేశాల్లో ఒకటిగా నిలిచిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల జీవిత గాథలను భారతీయులంతా ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. స్వాతంత్ర్య భారతంలో ప్రత్యేక రాష్ట్రంగా నిలిచిన తెలంగాణ, పదేళ్ల అనతి కాలంలోనే దేశానికీ ఆదర్శంగా నిలిచిందని, తెలంగాణా గడిచిన రెండు సంవత్సారాలలో కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలనలో గ్రహణం పట్టిన చంద్రుడిలా అయ్యింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులు కరబూజ తిరుపతి గౌడ్,సాగి మైపాల్ రావు, దూలం శంకర్ గౌడ్, దూలం చైర్మన్ మల్లేశం గౌడ్, పొన్నం తిరుపతి గౌడ్, దూలం డీలర్ బాల గౌడ్, గడ్డం అంజయ్య, గడ్డం స్వామి ,అనందాసు తిరుపతి, పలువురు బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## తెలంగాణ స్వాభిమాన పరిషత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

హైదరాబాద్, ప్రజాస్వరం

79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ స్వాభిమాన పరిషత్ ఆధ్వర్యంలో(మలక్పేట్) సైదాబాద్ లో పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా స్వాతంత్ర పోరాటంలో అసువులు బాసిన వారిని గుర్తుచేస్తూ అలాగే దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన వారికోసం ఈ రక్తదాన శిబిరాన్ని అంకితం చేస్తున్నట్లు స్వాభిమాన పరిషత్ కన్వీనర్ వినయ్ కిషోర్ యాదవ్ తెలిపారు. స్వాభిమాన పరిషత్ ఆద్వర్యం లో గత 20 సంవత్సరాలుగా పార్టీ లకు అతీతంగా పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నేటికీ స్వాతంత్ర సిద్ధించి 79 సంవత్సరాలు కాస్తున్నప్పటికీ దేశంలో యువత ఆశించిన మేరకు ముందుకు వెళ్ళకుండా పెడదారిన పట్టి చెడు మార్గాలలో పయనిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యువతకు దిశా నిర్దేశం చేసారు.దేశాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత యువతపై ఎంతైనా ఉందని, డ్రగ్స్ పొగాకు మందు వంటి వ్యసనాల బారిన పడకుండా యువత చెడు మార్గంలో పయనించకుండా చూడవలసిన భాద్యత సమాజం పై ఉందన్నారు., నేను రాష్ట్రంలో మత్తు పదార్థాల నిషేధం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న కృషి ని ఆయన ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమం లో రాజకీయవేతలు.. తీగల కృష్ణారెడ్డి ,మాజీ మంత్రి శ్రీకృష్ణ యాదవ్, MBT అధ్యక్షులు అంజాదుల్లా ఖాన్ ,తెలంగాణ ఉద్యోగుల సంఘం హైదరాబాద్ అధ్యక్షులు ఆర్ నవీన్ కుమార్, తెలంగాణ స్వామి కో కన్వీనర్ ఎస్ నర్సింగ్ రావు,స్తానిక కార్పోరేటర్ అరుణ, ప్రమోద్ ,MRPS నాయకులు తో పాటు నవ యువత పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది



## మహాత్ముల త్యాగ ఫలితమేనని స్వాతంత్ర దినోత్సవం

- **న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్**

సంగారెడ్డి , ప్రజాస్వరం

సదాశివపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ మునిపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో స్వాతంత్ర సమరయోధుల ను స్మరించుకుంటూ నినాదాలు తెలియజేశారు. ఈ సందర్భంలో న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ స్వతంత్రం అనేది మహాత్ముల యొక్క స్వతంత్ర సమరయోధుల యొక్క త్యాగ ఫలితమేనని కొనియాడారు, ఇట్టి స్వాతంత్రాన్ని పౌరులందరూ, ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని ప్రశ్నించే తత్వంతో అవినీతిని అంతం చేసే దిశగా, ప్రాంతాలను అభివృద్ధి పరిచే దిశగా ప్రయాణం కొనసాగించాలని స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ ,ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్ ,, కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరన్న, కోల విజయ్, నాగేష్, అశోక్, బీసీ నాయకులు జావిద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన

- **1,51,507 మంది రైతుల ఖాతాలో 161 కోట్ల 02 లక్షల రూపాయల రైతు భరోసా నిధులు జమ**
- **మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ద్వారా జిల్లా మహిళలకు 155 కోట్ల 80 లక్షలు ఆదా**
- **అర్హులందరికీ గృహ జ్యోతి, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ పథకాల అమలు**
- **జిల్లాలో నూతనంగా 12 వేల 168 కుటుంబాలకు రేషన్ కార్డ్ జా**
- **ఎస్సారెస్పీ ఆయకట్టు స్థిరీకరణ కోసం పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి డిపిఆర్ తయారీకి కృషి**
- **ఎస్సీ వర్గీకరణ, బీసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి**
- **పట్టణ ప్రాంతాల్లో 173 కోట్లతో పలు అభివృద్ధి పనులు**
- **అమృత 2.0 క్రింద 293 కోట్లతో, ఎస్.టి.పి, పైప్ లైన్ నిర్మాణానికి చర్యలు**
- **రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా**



పెద్దపల్లి, ప్రజాస్వరం

ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నామని రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల లో రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మ ద్ ఓబేదుల్లా ముఖ్య అతిథిగా పాల్గోన్నారు. శుక్రవారం ఉదయం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకావిష్కరణ చేసారు. అనంతరం ముఖ్య అతిథి తన సందేశాన్ని తెలియజేసా రు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం పథకాన్ని ప్రవేశ పె ట్టిందని, దీని ద్వారా మన జిల్లాలో ఇప్పటి వరకు మహిళలకు 155 కోట్ల 80 లక్షల రూపాయలను ఆదా అయ్యాయని పేర్కొన్నారు.

మహిళలపై భారం పడకుం డా గ్యాస్ సిలిండర్ ను సబ్సిడీ పై 500 రూపాయలకే ప్రజా ప్రభుత్వం సరఫరా చేస్తుందని, మన పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు లక్షా 18 వేల 397 కుటుంబాల కు గ్యాస్ సిలిండర్లను సబ్సిడి పై సరఫరా చేసి సంబంధిత లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలలో 14 కోట్ల 3 లక్షల రూపాయలు సబ్సిడీ సొమ్ము జమ చేశామని మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పేర్కొన్నారు. గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల లోబడి విద్యుత్ వినియోగిస్తున్న ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తుందని, మన జిల్లాలో విద్యుత్ పంపిణీ సంస్థలకు 85 కోట్ల 24 లక్షల రూపాయల ను గృహ జ్యోతి క్రింద చెల్లించి 1,31,966 కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. పేద ప్రజల సోంత ఇంటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశ పెట్టిందని, మన జిల్లాలో మొదటి విడత కింద ఇప్పటి వరకు 6244 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి 19 కోట్ల 52 లక్షల రూపాయలను నిర్మాణాలు జరుపుకుంటున్న లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల లో జమ చేశామని అన్నారు.

70 ఏళ్ళుగా పి.డి.ఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తుందని, అదే స్పూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిందని అన్నారు. పేదల ఆత్మగౌరవాని కి మరో ప్రతీక రేషన్ కార్డు లను అర్హులైన పేద కుటుంబా ల అందరికీ పంపిణీ చేస్తున్నామని, మన జిల్లాలో నూతనంగా 12 వేల 168 కుటుంబాలకు రేషన్ కార్డ్ జారి చేశామని అన్నారు. రైతులకు అందించే పెట్టుబడి సహాయాన్ని 12 వేల రూపాయలకు పెంచి వానాకాలం పంటకు పెద్దపల్లి జిల్లాలో 1,51,507 మంది రైతుల ఖాతాలో 161 కోట్ల 2 లక్షల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేసామని ఆయన అన్నారు. యాసంగి సీజన్ లో 62 వేల 621 మంది రైతుల వద్ద నుండి రూ.926 కోట్ల విలువ గల 4 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 48 గంటల లోగా చెల్లింపులు చేసామని తెలిపారు. జిల్లాలో ఆయిల్ పామ్ పంటను 3158 ఎకరాలలో సాగు చేస్తున్న రైతులకు 4 కోట్ల 70 లక్షల సబ్సిడీ అందించామని అన్నారు. కాకతీయ కాలువ క్రింద ఉన్న 2 లక్షల 30 వేల ఆయకట్టు స్థిరీకరణ,10 వేల ఎకరాల కొత్త ఆయకట్టు సాగు నీరు అందించేందుకు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పత్తిపాక రిజర్వాయర్ ను 3 నుంచి 5 టిఎంసీల సామర్థ్యంతో నిర్మాణానికి డిపిఆర్ తయారు కోసం కోటి 10 లక్షల రూపాయల మంజూరు చేసామని అన్నారు. 13 వేల 396 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేసే రామగుండం ఎత్తిపోతల పథకం పెండింగ్ పండ్లు యుద్ధ ప్రాతిపదికను పూర్తిచేసే నీటి పారుదల శాఖ మంత్రి చేతుల మీదుగా ప్రారంభించామని తెలిపారు. కూనారం ఆర్.ఓ.బిను 119 కోట్లతో నిర్మిస్తున్నామని, గోదావరిఖని జనరల్ ఆసుపత్రి 160కోట్లతో నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఉపాధి హామీ పనులకు క్రింద ప్రస్తుత సంవత్సరం 44వేల 986కుటుంబాలకు 11 లక్షల పని దినాల ఉపాధి కల్పించి 59 కోట్ల 55 లక్షలు ఖర్చు చేశామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మన జిల్లాలో మహిళా సంఘాల చే 27 స్టిచ్చింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తులను కుట్టిస్తున్నామని , 4 క్యాంటీన్, మొబైల్ ఫిష్ రిటైల్ ఔట్ లెట్ లు ఏర్పాటు చేశామని, రెండు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన వంటి వివిధ కార్యక్రమాల అమలకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మంథని మండలం చిల్లపల్లి గ్రామ పంచాయతీకి ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ కేటగిరిలో దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కార అవార్డు లభించిందని అన్నారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో 173 కోట్లు ఖర్చు చేస్తూ సిసి రోడ్లు, సిసి డ్రైయిన్లు, బీ.టి రోడ్లు, స్మశాన వాటికలు ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పురపాలక భవనం, డంప్ యార్డ్ వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టామ ని, అమృత పథకం 2.0 క్రింద 293 కోట్ల 84 లక్షలతో ఫీవర్ ట్రీట్మెంట్ ప్లాంట్ లు నిర్మిస్తున్నా మని అన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ కవరేజిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచి జిల్లాలో 28 వేల 550 మంది రోగులకు 68 కోట్ల 67 లక్షల రూపాయల విలువ గల క్షత్రియ చికిత్సల ను ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా నిర్వహించాం. 23 కోట్ల 75 లక్షలతో గోదావరిఖని జనరల్ ఆసుపత్రి నందు 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్, 26 కోట్లతో, 51 కోట్లతో పెద్దపల్లిలో 100 పడకల ఆసుపత్రి, 22 కోట్లతో మంథధి లో 50 పడకల ఆసుపత్రి నిర్మిస్తున్నామని అన్నారు. భావితరాల మెరుగైన భవిష్యత్తుకు మంచి విద్యే పునాది. మన జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 15 కోట్ల 81 లక్షలు ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాల లో అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో ఏఐ టూల్స్ , ఐ.ఎఫ్.పి ప్యానల్స్ ద్వారా విద్యార్థులకు బోధించుటకు జిల్లాలోని ఉపాధ్యాయులకు శిక్షణ అందించామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ, బీసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు. 561 మందికి ఉపాధి కల్పిస్తూ జిల్లాలో 39 కోట్ల పెట్టుబడి తో 44 వ్యాపార యూనిట్ లకు అనుమతులు మంజూరు చేసామని, ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం క్రింద 12 యూనిట్ లను మంజూరు చేశామని, టీ ప్రైడ్, టీ ఐడియా క్రింద 27 సేవా రంగ, తయారీ రంగ పరిశ్రమ లకు 2 కోట్ల 41 లక్షల సబ్సిడీ రిలీజ్ చేసిందని అన్నారు. అనంతరం ముఖ్య అతిథి జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 203 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. 10వ తరగతి, ఇంటర్ లో టాపర్లు గా నిలిచిన 4 విద్యార్థులకు 10 వేల చొప్పున బహుమానం అందించారు. మెప్మా క్రింద 148 స్వయం సహాయక మహిళా సంఘాలకు 17కోట్ల 36లక్షల 98 వేల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏ. అన్నయ్య గౌడ్, అదనపు కలెక్టర్లు జె.అరుణశ్రీ, డి.వేణు, డి.సి.పి. కరుణాకర్, ఆర్.డి.ఓ. బి.గంగయ్య, కలెక్టరేట్ ఏ. ఓ. శ్రీనివాస్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## భారత స్వాతంత్ర్య పోరాటం ఒక అలుపెరగని పోరాటం

- **సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

మంథని, ప్రజాస్వరం

భారత స్వాతంత్ర్య పోరాటం ఒక అలుపెరగని పోరాటమని, ఎందరో త్యాగాలకు ప్రతీక అని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మంథని సహకార సంఘ కార్యాలయ ఆవరణలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ఎందరో త్యాగాలకు ప్రతీక మనం జరుపుకుంటున్న స్వాతంత్ర దినోత్సవం అని అన్నారు.అహింస సిద్ధాంతాన్ని నమ్మి ఏకతాటిపై నడిపించిన గాంధీ కోట్లాది మంది భారతీయుల్లో స్ఫూర్తిని నింపారన్నారు. సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్ గురు వంటి ఎందరో యోధులు వారి ప్రాణాలు పణంగా పెట్టి స్వాతంత్రాన్ని సాధించారనీ అన్నారు.స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన వీరులకు ఈ సందర్భంగా నివాళులర్పించారు. ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో సహకార సంఘాన్ని మరింత అభివృద్ధి పరుస్తానని అన్నారు. సంఘం ద్వారా రైతులకు అన్ని రకాల సేవలందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాబు, రావికంటి సతీష్ కుమార్, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మి మొండయ్య, దేవల్ల విజయ్ కుమార్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, టీజీఈఆర్సి సలహాదారు శశిభూషణ్ కాచే, ప్రముఖ న్యాయవాది ఇనుముల సతీష్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ, మాజీ ఉపాధ్యక్షులు శ్రీపతి బానయ్య, మాజీ ఎంపీపీ కొండ శంకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, నాయకులు ముస్కుల సురేందర్ రెడ్డి, మూల పురుషోత్తం రెడ్డి,వొడ్నాల శ్రీనివాస్, అజీమ్ ఖాన్ ,ఎక్కటి అనంతరెడ్డి, సాదుల శ్రీకాంత్, అక్కపాక సది, గుండా రాజు, గుండా పాపారావు, రామడుగు మారుతి, గోటికారి కిషన్, రవితేజ, ఆకుల శ్రీనివాస్, మేడగొని రాజమౌళి గౌడ్,పర్షవేణి మోహన్, గొల్లపల్లి శ్రీనివాస్, అంకుష్ విజయ్ కుమార్, కొట్టే రమేష్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు వీకే రవి, నక్క నాగేంద్ర శంకర్,సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నేతాజీ స్టేడియంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

మణుగూరు, ప్రజాస్వరం

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ క్రీడా మైదానంలో నేతాజీ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ వాకర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రావులపల్లి రామ్మూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నేతాజీ వాకర్స్ క్లబ్ అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నేతాజీ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మణుగూరు ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ వైద్యులు సునీల్ రక్తదాన శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో వాకర్స్ మరియు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని 35 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రావులపల్లి రామ్మూర్తి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఎంతోమంది రక్తం దొరకక ప్రాణాలు కోల్పోతున్నారని ఈ రక్తదాన శిబిరం ద్వారా ఎంతో మంది ప్రాణాలు నిలబెట్టొచ్చని అన్నారు. నేతాజీ వాకర్స్ క్లబ్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి వడ్డానం రమేష్, ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు ఎన్. విజయభాస్కర్ రెడ్డి,పుచ్చకాయల శంకర్, కటకం సతీష్ యాదగిరి గౌడ్, జాయింట్ సెక్రెటరీ రాజేంద్రప్రసాద్, శంకర్, అమర కిరణ్, ఏలియా, రామ్ రెడ్డి, నాగేశ్వరరావు, సుమన్, అలవాల రాంబాబు, దేశబోయిన తిరుపతిరావు, వంగా సంతోష్, తిరుమల శ్రీనివాసరావు, కనుకు రమేష్, రామకృష్ణ,రావులపల్లి ప్రభాకర్ తదితర వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు



# పోలీసులు అంకితభావంతో విధులు నిర్వహించాలి

## జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి

**వికారాబాద్, ఆగస్టు 15 (ప్రజాస్వరం):**

79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్ర వారం వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం నందు వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. "బ్రిటీష్‌పాలన నుండి మనకు స్వాతంత్ర్యం లభించి నేటితో 78 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ సుదీర్ఘ ప్రయాణంలో దేశం ఎన్నో రంగాలలో అభివృద్ధి సాధించింది. ఈ శుభ సందర్భంలో మన స్వాతంత్ర్య సమరయోధుల గొప్ప త్యాగాలను మనం తప్పకుండా గుర్తు చేసుకోవాలి" అని ఆయన అన్నారు.ఎస్పీ మాట్లాడుతూ దేశ, రాష్ట్ర అభివృద్ధిలో శాంతి భద్రతల ప్రాముఖ్యతను తెలిపినారు. "పోలీసు అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యత, నిబద్ధతతో పనిచేయాలి. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరినీ సమానంగా చూడాలి. ప్రతి బాధితుడికి న్యాయం చేయగలిగినప్పుడే మన స్వాతంత్ర్యానికి నిజమైన సార్థకత లభిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, భారతదేశం "భిన్నత్వంలో ఏకత్వం" అనే గొప్ప సిద్ధాంతానికి ప్రతీక అని, వివిధ భాషలు, జాతులు, మతాలు, సంస్కృతులు ఉన్నప్పటికీ భారతీయులందరం ఒకే తాటిపై నడుస్తున్నామని ఆయన గుర్తు చేశారు. "భారతీయులుగా జన్మించినందుకు మనమందరం గర్వపడాలి. ప్రతి ఒక్కరూ తమ విధులను అంకితభావంతో నిర్వహించి, ప్రజల మన్ననలు పొందాలి" అని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ పివి.మురళీధర్ , డిసిఆర్‌బి డిఎస్పీ జానయ్య , డిటిసి డిఎస్‌పి శ్రీనివాసులు , వికారాబాద్ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి , ఏఆర్ డిఎస్పీ వీరేష్ , తో పాటు ఇతర పోలీసు ఉన్నతాధికారులు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్‌ఐలు, ఎస్‌ఐలు, ఆర్‌ఎస్‌ఐలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

## జెండా ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించిన కే. కేశవరావు

**శామీర్ పేట ఆగస్టు 15(ప్రజాస్వరం) :**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టరేట్ లో 79వ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు( పబ్లిక్ అఫైర్స్) డాక్టర్. కె. కేశవరావు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ వేడుకలలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, జిల్లా కలెక్టర్ యం. మను చౌదరి, డిసిపి కోటి రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు వారి జీవితాలను పణంగా పెట్టారని, వారి కుటుంబాలకు కృతజ్ఞతలతో జోహార్లు అర్పించారు. ఆ త్యాగఫలంతో స్వాతంత్ర్యం సిద్ధించుకున్నామన్నారు, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వము చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు తీరును ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్రం రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ 2047 నిర్దేశించుకుని, లక్ష్యాన్ని సాధించే దిశలో కృషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజా పాలన ను రూపకల్పన చేసిందని, తదనుగుణంగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించి, పేదలను ఆర్థికంగా అభివృద్ధి పర్చుటకు నిరంతరం శ్రమిస్తుందని అన్నారు. ఇందులో భాగంగా గృహజ్యోతి, రేషన్ కార్డుల పంపిణీ తో పాటు లబ్ధిదారులకు సన్న బియ్యం అందిస్తుందని, అలాగే విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుందని, బస్తీ దవఖానాలు ఏర్పాటు చేసి నిరంతరం వైద్య సేవలను అందిస్తుంది. రాష్ట్రంలోని వసతి గృహాలలో అన్ని మౌలిక వసతుల కల్పనతో పాటు బుక్స్, యూనిఫామ్స్ సరఫరా చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులను సందేశం ద్వారా వివరించారు.(సందేశం ప్రతిని ఇందు వెంట జతపర్చనైనది)



ఈ వేడుకలలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధులు జానాభాయ్ ని ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె. కేశరరావు, జిల్లా కలెక్టర్ మను చౌదరి, డిసిపి కోటిరెడ్డి, అదనపు కలెక్టర్లు శాలువ కప్పి పూల బోకేతో సత్కరించారు.

**స్టాళ్లను సందర్శించిన కలెక్టర్:**

అనంతరం వేడుకలలో వివిధ శాఖల స్టాళ్ళ లో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (సెర్ప్), విద్యుత్ శాఖ, జిల్లా పౌరసరఫరాల శాఖ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఇందిర మహిళా శక్తి వారిచే, గృహనిర్మాణ సంస్థ, పాఠశాల విద్యాశాఖ, సమగ్ర సంస్థ వారిచే ఏర్పాటు చేసిన స్టాళ్ళను డిసిపి కోటిరెడ్డి అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ మను చౌదరి సందర్శించారు.

**సాంస్కృతిక కార్యక్రమాలు:**

విద్యాశాఖ ఆధ్వర్యంలో బిసి వెల్ఫేర్, కీసర, జెడ్పీహెచ్ఎస్ మేడిపల్లి, ఎస్టీ వెల్ఫేర్ హాస్టల్, మేడిపల్లి, ఎస్సీ వెల్ఫేర్, ఉప్పల్, సిరినిటీ స్కూల్, కీసర వారు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకర్షించాయి. ఉత్తమ నృత్యప్రదర్శనలు ఇచ్చినందున వారికి ముఖ్య అతిథి చేతుల మీదుగా మెమెంటోలను అందించి, చిన్నారుల ను ఆయన అభినందించారు. ప్రశంసా పత్రాల పంపిణీ: ఈ సందర్భంగా జిల్లాలోని ఉద్యోగ ధర్మంలో ఉత్తమ సేవలు అందించిన జిల్లా అధికారులకు ఉద్యోగులకు డిసిపి కోటిరెడ్డి అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా విజయేందర్ రెడ్డిలతో కలసి జిల్లా కలెక్టర్ మన చౌదరి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, డిఇఓ విజయ కుమారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాంమోహన్, ఇంచార్జ్ డిఆర్డిఓ పిడి కాంతమ్మ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గౌరిఉమాదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# మహానుభావుల త్యాగఫలమే స్వాతంత్ర్యం



## చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**వికారాబాద్, ఆగస్టు 15( ప్రజా స్వరం):**

చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో శుక్రవారం నాడు జాతీయ జెండా ఆవిష్కరణ చేసారు. అనంతరం చేవెళ్ళ సొసైటీ, మున్సిపాలిటీ , మార్కెట్ యార్డు, కోర్టు, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంఇఓ, పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, మహిళా సమాఖ్య కార్యాలయాల ఆవరణలో మరియు చేవెళ్ల పట్టణంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య పాల్గొన్నారు. చేవెళ్ల నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**వికారాబాద్, ఆగస్టు 15 (ప్రజాస్వరం):**

వికారాబాద్ జిల్లా కోట్ పల్లి మండలం లోని లబ్ధిదారులకు మంజూరైన 20 కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాండూరు శాసనసభ్యులు బి. మనోహర్ రెడ్డి, వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.





జిల్లా పరిషత్, జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్ – వికారాబాద్, (ప్రజాస్వరం)

# వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

**తాండూరు, ఆగస్టు 15(ప్రజా స్వరం):**

పెద్దెముల్ తండాలో శ్రీ వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మరియు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవ పూజ కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో పాటు స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, పిసిసి అధికార ప్రతినిధి దారాసింగ్ తదితరులు పాల్గొన్నారు.





# నగదు పురస్కారాలు

**శామీర్ పేట ఆగస్టు 15(ప్రజా స్వరం) :**

జిల్లాలో 202425 సంవత్సరంలో 10వ తరగతి లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఒక్కొక్కరి రూ. 10 వేల చొప్పున చెక్కులను అందజేసిన జిల్లా కలెక్టర్ యం. మను చౌదరి, శుక్రవారం కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు జిల్లాలోని గత సంవత్సరం పదవ తరగతిలో అధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందించారు. జానం సోనీ, (579 మార్కులు), చీకటి త్రివేణి (572 మార్కులు), జెడ్పీహెచ్ఎస్, బాలికలు, మూసాపేట, కూకట్పల్లి మండలం, కుర్మ రాజ్ కుమార్, (563 మార్కులు), సూరారం కాలనీ, కుత్బుల్లాపూర్, మండలం శీలంశెట్టి ఎస్.వి.ఎస్.ఎస్. సాయి విగ్నేష్ (561 మార్కులు), మల్కాజిగిరి లలో చదువుకున్న ఉత్తమ ఫలితాలు సాదించినందున విద్యార్థులకు ఒక్కొక్కరికి 10 వేల చొప్పున మొత్తం రూ.40 వేల విలువగల చెక్కులను డిసిపి కోటిరెడ్డి, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డిల తో కలసి జిల్లా కలెక్టర్ అందజేశారు.



# ఉత్తమ ప్రతిభకు గ్రామస్తుల చేయూత !

**శామీర్ పేట ఆగస్టు 15(ప్రజాస్వరం) :**

మూడుచింతలపల్లి మున్సిపాలిటీ లక్ష్మాపూర్ హైస్కూల్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా 2024-25 విద్యాసంవత్సరంలో 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను (ప్రియాంక 556.అంజలి507. భానుప్రియ505) ప్రధానోపాధ్యాయులు శంకర్ ఆధ్వర్యములో గ్రామ పెద్దలు సన్మానించారు. గత విద్యాసంవత్సరంలో అధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించిన ముగ్గురు విద్యార్థులకు లక్ష్మాపూర్ గ్రామము తరపు నుంచి దాతలు ముగ్గురి కి కలిపి పదకొండు వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. లక్ష్మాపూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ వైద్యనాథ్ గత వేడుకల్లో ఇచ్చిన మాటప్రకారం ముగ్గురు విద్యార్థులకు కలిపి నలభై ఐదు వేల రూపాయల చెక్ ని అందచేసి అందరికి ఆదర్శముగా నిలిచాడు. మూడుచింతలపల్లి గ్రామానికి చెందిన ప్రియాంకకు గ్రామ మాజీ సర్పంచ్ జాం రవి పదివేల రూపాయలు, గ్రామ మాజీ ఉప సర్పంచ్ వంగ లక్ష్మారెడ్డి ఐదు వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. రెండు గ్రామాల నాయకులు మాటాడుతూ ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులను అన్ని రకాలుగా ఆదుకుంటామని, వీరిని ఆదర్శంగా తీసుకోని అందరు విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదివి తల్లిదండ్రుల పేరు గ్రామం పేరు నిలపెట్టాలని కోరారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తున్న కంపెనీ వారి సేవలు కొనియాడారు. ఇటువంటి మంచి ఫలితాలు సాదించడములో ఉపాధ్యాయుల కృషిని కూడా మరువలేనిది అని నాయకులు తెలిపారు. ఈ వేడుకలలో విద్యార్థిని, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమములో గ్రామ మాజి సర్పంచ్ సింగం ఆంజనేయులు, మాజి సర్పంచ్ జాం రవి, మాజి ఎంపీటీసీ నాగరాజు, మాజి ఉప సర్పంచ్ వైద్యనాథ్, మాజి ఉప సర్పంచ్ వంగ లక్మారెడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బండి జగన్నాథం, యువ నాయకుడు క్యాతం మధు క్రిష్ణ, పార్టీ ప్రెసిడెంట్ గోపి, నాయకులు జెర్రిపోతుల నర్సిములు, రాజేంద్ర ప్రసాద్, వేణుగోపాల్ రావు, మంద స్వామి, సత్యనారాయణ, బండి రవి, షావుకారి, సురేష్, జయాల పాండు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా బ్యాగ్స్ పంపిణీ



**మెదక్ ఆగస్టు 15 (ప్రజా స్వరం) :**

79 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పాపన్నపేట మండలం ఆర్కెల పరిధిలో గల రాజ్య తాండ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 1వ నుండి 5వ తరగతి విద్యార్థులకు, అంగన్వాడీ పిల్లలకు ఫీజీయోథెరఫి డాక్టర్ అశోక్ 30 బ్యాగులు బహుకరించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ తాను సంపాదించిన దానిలో కొంత పేద విద్యార్థులకు డొనేట్ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కొడుకును చంపిన తల్లి

**తూప్రాన్, ఆగస్టు 15,ప్రజాస్వరం :**

వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని ఓ కన్నతల్లి కొడుకును చంపిన సంఘటన లో తల్లితోపాటు మరో వ్యక్తిని అరెస్టు చేసి శుక్రవారం రిమాండ్కు తరలించినట్లు తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు తూప్రాన్ మండలం వెంకటాయపల్లి కి చెందిన అహ్మద్ పాషా (25) తండ్రి మృతి చెందడంతో తన తల్లి రహేనాతో కలిసి ఉండేవాడు. అహ్మద్ పాషా తండ్రి మరణించడంతో తన తల్లి రహేన మనోహరబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కందల బిక్షపతితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. కొడుకు అహ్మద్ పాషా కు తల్లి రెహనాకు ఈ విషయమై పలుమార్లు గొడవలు జరిగాయి. రహేన బిక్షపతి ల వివాహేతర సంబంధానికి కొడుకు అహ్మద్ పాషా అడ్డుగా ఉన్నాడని ఎలాగైనా తన కొడుకును చంపాలని రెహనా నిర్ణయించుకుందన్నారు. ప్లాన్ ప్రకారం అహ్మద్ పాషాను తల్లి రెహనా బిక్షపతి తో కలిసి ఆబోతుపల్లి శివారులోని చెక్ డాం వద్దకు తీసుకెళ్లింది. అక్కడికి వెళ్ళాక మద్యం తాగించి తాడుతో చున్నీలతో గొంతు కు బిగించి హత్య చేశారు. అహ్మద్ పాషా మరణించాడని నిర్ధారణ చేసుకున్న తర్వాత అతని డెడ్ బాడీని చెక్ డ్యామ్ లోని నీటిలో పడేశారన్నారు. ఎటువంటి ఆధారాలు దొరక్కపోయినా నేరస్తులను గుర్తించి కేసు చేదించినందుకు తూప్రాన్ సిఐ రంగాకృష్ణ, ఎస్సై శివానందం తో పాటు పోలీస్ సిబ్బందిని డిఎస్పి అభినందించారు.

# మహనీయుల త్యాగాలు మరువలేనివి

**నిజాంపేట,(ప్రజా సర్వం) :**

నిజాంపేట,స్వాతంత్ర్య సాధనకై అలుపెరగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలు మరువలేనివని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు ముందుండాలని తహసిల్దార్ శ్రీనివాస్, ఎస్సై రాజేష్ తెలిపారు. 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముందుగా నిజాంపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మహనీయుల వేషధారణతో ర్యాలీగా బయలుదేరి పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జనగణమన పాడి జై జవాన్ జై కిసాన్ అంటూ నినాదాలు చేసి ప్రజలకు మెప్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజిరెడ్డి, వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి ఉన్నారు.





గుమ్మడిదల మండల కేంద్రంలోని,మున్సిపల్ పరిధిలో భాజపా పార్టీ కార్యాలయం ఆవరణలో గుమ్మడిదల మండలం పార్టీ ప్రెసిడెంట్ కావలి ఐలేష్ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య విశిష్ట అతిథిగా భాజపా రాష్ట్ర సీనియర్ నాయకులు ఇంద్రసేనారెడ్డి,గిద్దె రాజు, బండి మాధవరెడ్డి తో పాటు కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి టి రాజు. ఉపాధ్యక్షులు పి.సంజీవ, మండల కమిటీ సెక్రెటరీ కోఆర్డినేటర్ వీరారెడ్డి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి బుచ్చ గారి రాంరెడ్డి, ముత్యాల్ గౌడ్, భూత్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, బాగయ్య, గంగా గౌడ్, రామ్ రెడ్డి, సింగారి రాజన్న, సాయికుమార్, చిమ్ముల సురేందర్ రెడ్డి, వేణుగోపాల్ చారి, శివరాత్రి రాజు పాల్గొన్నారు.

**– గుమ్మడిదల ఆగస్టు 15 (ప్రజాస్వరం)**

# గుండ్లపోచంపల్లిలో..

**మేడ్చల్ (ప్రజాస్వరం) :**

గుండ్లపోచంపల్లి మున్సిపల్ లోని 5వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుండ భానుచందర్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుండ భానుచందర్, నర్సింగరావు, రాజుకుమార్, ప్రవీణ్ కుమార్, బాబురావు, ఉదయ్, డప్పు రాజు, కృష్ణ, సాయిలు, జోగోల్ల చింటూ, స్వామి తదితరులు పాల్గొన్నారు.



# నిజాంపేట డిప్యూటీ తహసీల్దార్ అవార్డు

**నిజాంపేట, (ప్రజా సర్వం) :**

ఉత్తమ ఉద్యోగిగా నిజాంపేట డిప్యూటీ తహసిల్దార్ రమ్యశ్రీ కి మంత్రి వెంకటస్వామి, ఎమ్మెల్యే రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేశారు. 79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డులను ప్రధానం చేశారు.



# 2047 విజన్‌తో ప్రజా ప్రభుత్వం

## జిల్లాలో 9964 కొత్త రేషన్ కార్డుల మంజూరు

### అన్ని రంగాల్లో అగ్రగామిగా తెలంగాణ

### జిల్లాలో 645 కోట్ల 41 లక్షల రుణమాఫీ

### 200 కోట్ల తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్

### మంత్రి వివేక్ వెంకటస్వామి

**మెదక్, ఆగస్టు 15 (ప్రజా స్వరం) :**

2047 విజన్ ప్రజా ప్రభుత్వం లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారని జిల్లా ఇంచార్జీ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జీ మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ శ్రీనివాస రావు లతో కలిసి జాతీయ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో ఎందరో మహనీయుల త్యాగాలతో దేశానికి స్వాతంత్ర్యం సాధించుకున్నామని అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆధ్వర్యంలో రూపొందించ బడిన రాజ్యాంగం మన దేశాన్ని ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచేలా చేసిందని అన్నారు. మన ఆకాంక్షలను అర్థం చేసుకొని, మన సమస్యలను పరిష్కరించే ప్రజాస్వామ్య భారతదేశాన్ని రూపొందించుకున్నమని అన్నారు. రాష్ట్రాన్ని భారత దేశంలోనే ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి, ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారు. మెదక్ జిల్లాలో ఇప్పటి వరకు 3 కోట్ల 02 లక్షల సార్లు మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. దీని ద్వారా మహిళలకు 83 కోట్ల 50 లక్షల రూపాయల లబ్ది చేకూరిందనీ అన్నారు. మెదక్ జిల్లాలో ఇప్పటి వరకు 1 లక్ష 27 వేల 393 విద్యుత్ వినియోగదారులకు 200 యునిట్ల లోపు జీరో బిల్లు జారి చేయడం జరిగిందని, ఈ పథకం ద్వారా ప్రభుత్వం మన జిల్లాలో 65 కోట్ల 03 లక్షల సబ్సిడి అందిస్తున్నట్లు అన్నారు. వానాకాలం 2025 సంవత్సరంలో మొత్తం 2,62,043 రైతుల ఖాతాల్లో 220 కోట్ల 84 లక్షల రూపాయలు అందజేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో రైతు రుణమాఫీ పథకం ద్వారా 87 వేల 491 మంది రైతన్నలకు 645 కోట్ల 41 లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచి అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం 49 కోట్ల 71 లక్షల రూపాయలు ఖర్చు చేసిందని అన్నారు. జిల్లాలో కొత్త మెడికల్ కాలేజి బిల్డింగ్ కొరకు 180 కోట్ల రూపాయలు, నర్సింగ్ కాలేజీ బిల్డింగ్ కొరకు 26 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో 1 లక్ష 26 వేల 796 మంది వినియోగదారులకు 4 లక్షల 68 వేల 195 గ్యాస్ సిలిండర్లు 500 రూపాయలకే పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో 9964 కొత్త రేషన్ కార్డులు మంజురు చేయడం జరిగింది. కార్డుల్లో పిల్లలను చేర్చుట తదితర మ్యుటేషన్లు వంటి 34 వేల 730 దరఖాస్తులను విచారణ జరిపి ఆమోదించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా మొదటి విడతలో 456 కోట్ల 25 లక్షల వ్యయంతో 9 వేల 125 ఇండ్లు మంజూరు చేసి ఇందులో అత్యధికమైన ఇండ్ల నిర్మాణ పనులు వివిధ దశలలో ఉన్నాయని అన్నారు. కొత్త భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు పరచడానికి ప్రతి రెవిన్యూ గ్రామంలో ప్రజల వద్దకే వెళ్లి రెవిన్యూ సదస్సులు నిర్వహించి 37,817 వేల అర్జీలు సేకరించడం జరిగిందని అన్నారు. ఈ అర్జీలను చట్టప్రకారం విచారణ చేసి అతి త్వరలో పరిష్కరించబోతున్నామని తెలిపారు. జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమం ద్వారా ఈ సంవత్సరం 37 లక్షల మొక్కలు నాటుట లక్ష్యంగా 23 లక్షల 24 వేల మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో, నేరాలు నిరోధించడంలో, రహదారుల ప్రమాదాల నివారణలో, మత్తు పదార్థాల, సైబర్ నేరాల నియంత్రణ కొరకు కృషి చేస్తున్న పోలీస్ యంత్రాంగానికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి, డిఆర్ఓ భుజంగరావు, వివిధ శాఖ లకి చెందిన జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.










## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు మర్వలేనివి

### మాజీ వైస్ ఎంపీపీ హృదయ్ కుమార్



**శామీర్ పేట ఆగస్టు 15(ప్రజాస్వరం) :**

భారత దేశ 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆలియాబాద్ మున్సిపల్ పరిధి మజీద్ పూర్ ఎక్స్ రోడ్ వద్ద బీజేపీ మాండల ప్రధాన కార్యదర్శి తుంకి భాస్కర్ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిధులు గా బీజేపీ మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్ జాతీయ పతాకావిష్కరణ చేసి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు అలాగే దేశాన్ని స్వేచ్ఛ వాతావరణంలో ఉంచేందుకు పోరాడిన మహానుభావుల స్ఫూర్తిని అనుసరించాలని ప్రతి భారతీయుడు దేశ అభివృద్ధిలో భాగస్వామిగా మారాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ హృదయ్ కుమార్, జిల్లా నాయకులు మామిండ్ల అశోక్, బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా చేనేత సెల్ కన్వీనర్ శామాల నర్సింహా, చేనేత కో కన్వీనర్ నారా నిరంజన్ బాబు, జిల్లా నాయకులు మల్యాల మహేష్, బీజేపీ మండల ఉపాధ్యక్షులు నిరుడి అశోక్, గౌరారం రమేష్, బీజేపీ యువ మోర్చా అధ్యక్షులు గుదే శరత్ కుమార్, కార్యదర్శి జి మల్లేష్, మాజీ ప్రధాన కార్యదర్శి కిసారి నర్సింగ్ రావు, బీజేపీ సీనియర్ తుమ్మ వివేకానంద, శ్రీనివాస్ గుప్తా, దేశం పవన్ గౌడ్, నారాయణ, సాయి, ప్రసాద్ గాడ్, శ్రీకాంత్, శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు రమేష్, రామకృష్ణ, వికాస్, శ్రీకాంత్, బన్నీ తదితర బీజేపీ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లాలో..

**వికారాబాద్, ఆగస్టు 15 ప్రజా స్వరం):**

వికారాబాద్ జిల్లాలో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వివిధ ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాలను ఎగురవేసి ఉత్సాహంగా సంబరాలను జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఇతర ప్రదేశాల వద్ద తిరువన్న పతాకాలను ఎగురవేసి ఉత్సాహంగా సంబరాలను జరుపుకున్నారు. భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో జరిగిన ఉత్సవాలలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు.అలాగే వికారాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కూడా స్పీకర్ జెండాను ఎగరవేశారు. తాండూర్ పట్టణంలో ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మనోహర్ రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అలాగే తాండూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా తాండూర్ పట్టణంలోని వీడియో పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే తిలకించారు. పరిగి పట్టణ కేంద్రంలోని ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పరిగి ఎమ్మెల్యే డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులతో కలిసి దేశభక్తి గీతాలు ఆలపిస్తూ దేశ స్వాతంత్ర్యానికి ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించారు.



# త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్రం

### అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్, ఆగస్టు 15 (ప్రజా స్వరం):**

ప్రపంచ వేదికపై తెలంగాణను సగర్వంగా నిలబెట్టే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో జరిగిన ఉత్సవాలలో ముఖ్య అతిధిగా పాల్గొని జాతీయ జెండాను తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఎగురవేశారు. మొదటగా జిల్లా సాయుధ బలగాల గౌరవ వందనం స్పీకర్ ప్రసాద్ కుమార్ స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి సభాపతి మాట్లాడుతూ.. చరిత్రలో ఆగస్టు 15వ తేదీకి విశిష్టమైన స్థానం ఉందని, రెండు శతాబ్దాలపాటు విదేశీయుల నిరంకుశ పాలనలో నలిగిన మన జాతి, స్వేచ్ఛా వాయువులు పీల్చిన మహత్తరమైన రోజు ఇదన్నారు. మహానుభావుల నాయకత్వంలో, ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్రం లభించిందన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న మన రాజ్యాంగం, ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచేలా భారతదేశాన్ని నిలబెట్టిందని, మన ఆకాంక్షలకు అనుగుణంగా సమస్యలను పరిష్కరించుకునే ప్రజాస్వామ్య భారతదేశాన్ని మనము నిర్మించుకున్నామన్నారు. ఈ ఉత్సవాలలో పరిగి, తాండూర్ శాసనసభ్యులు టి. రాంమోహన్ రెడ్డి, బి. మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్ , అసిస్టెంట్ ట్రైని కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఆర్ఓ మంగీలాల్, ఆర్డీవో వాస్తు చంద్ర, జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.





